# Telugu Jyothi తెలుగు జ్యోతి

A Literary Magazine from
The Telugu Fine Arts Society Inc.

తెలుగు కళా సమితి వారి
సారస్వత ద్వైమాస పత్రిక




నవంబర్ 1
ఆంధ్రప్రదేశ్ అవతరణ దినం

Visit TFAS Home Page http://www.tfas.net ❁ November - December 2003

TFAS
C/O Radha Kasinadhuni
6 David Street
Dover, NJ 07801

PRSRT STD
US Postage PAID
Permit# 1766
New Brunswick, NJ
08901

Change Service Requested

# Stone & Tile Outlet

## Warehouse Outlet - Factory Direct to You

**Granite** · **Marble** · **Porcelain**
**Slate** · **Ceramic** · **Onyx**
**Travertine** · **Tumbled Stones** · **Jerusalem Gold**

Large Inventory of Slabs and Tiles · 50,000 sq.ft Warehouse

2,000 sq. ft. Showroom · 100's of colors & styles

In-House Designers · Free Estimates · Complete Expert Installations

*Also Available*
*Natural Stone-look Porcelains at a fraction of Natural Stone Prices*

Kitchen Countertops · Vanities · Fireplaces

**OPEN SATURDAY 10:00am to 2:00pm**

Easy access from NJ Tpke, Routes 1, 27, 18, 130 & 287

**475 Jersey Ave**
**New Brunswick, NJ 08901**

Phone: 732-828-0100
Fax: 732-828-6162
**E-mail: sales@stoneandtileoutlet.com**
**www.stoneandtileoutlet.com**

*Your one-stop shop for all of your Natural Stone, Porcelain, and Ceramic Tile floor & wall needs at warehouse outlet prices.*

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**
(A tax exempt and not for profit corporation)
6, Lake Shore Drive, Parsippany, NJ 07054

# తెలుగు జ్యోతి

సంపుటి : 20 సంచిక : 5

నవంబర్ - డిసెంబర్ 2003



**Board of Trustees 2002 & 2003**

**President**
*Dr. Satyaveni Rao*
6, Lake Shore Drive,
Parsippany, 07054
(973) 887-6152
president@tfas.net

**Vice-President & Cultural Events**
*Mr.Uppala Anantha Sudhaker*
30B, Reading Rd,
Edison, NJ 08817
(732) 906-9460
vicepresident@tfas.net

**Secretary**
*Mr. Bhanu Chivakula*
(732) 767-1955
19 Prestick Way
Edison, NJ 08820
secretary@tfas.net

**Treasurer**
*Ms. Kasinadhuni Radha*
6, David Street
Dover, NJ 07801
(973) 366-2177
treasurer@tfas.net

**Membership Services**
*Mr. Pingali Subba Rao*
(973) 635-2467
membership@tfas.net

**Community Affairs & Special Projects**
*Dr. Kalasapudi Srinivasa Rao*
(718) 347-9070
projects@tfas.net

**Youth & IT Services**
*Mr. Lanka Sreekant*
(908) 730-7127
info@tfas.net

**Advisor**
*Mr. Dama Venkaiah*
P:(718) 762-7173
F: (732) 886-7007
vdama@aol.com



**Founder Editor:** Late Dr. Kidambi Raghunath

**Editor:** Dr. Murty P.Bhavaraju, Email: bhavaraju@optonline.net, Phone: (908) 252-9434
**Editorial Committee:** Mr.Anantha Sudhaker Uppala, Mrs. Bharati Bhavaraju, Mr. Bose Bethanapalli, Mr. Ramakrishna Chalikonda, Mr. Shanthikumar Chilumula, Dr. Prasad Chodavarapu, Dr. Janani Krishna, Mr. Diwakar Peri, Mr. Rao Potharlanka, Mrs. Prabha Raghunath, Dr. K.V.Rao, Dr.Devarakonda Srinivasa Rao, Dr.Kalasapudi Srinivasa Rao, Dr.Pemmaraju Venugopala Rao


## మా మాట

డా. కిడాంబి రఘునాథ్ గారి ఆకస్మిక మృతి తెలుగు జ్యోతి పాఠకులకు దుర్వార్త. గత 20 సంవత్సరాలుగా నిరాఘాటంగా, తనదైన శైలిలో ఈ పత్రికను వెలువరించి, సాహితీప్రియుల మన్ననలందుకొన్న మహనీయులు శ్రీ రఘునాథ్ గారు. అతని స్మృతి చిహ్నంగా ఒక ప్రత్యేక సంచిక వెలువరించాలని నిర్ణయించాము. ఈ సంచికలో వారి గురించి ప్రత్యేక రచనలు ఉంటాయి. అమెరికా నుండి, భారతదేశంనుండి వివిధ రచయితలు, రఘునాథ్ గారితో సన్నిహితంగా మెలిగిన వ్యక్తులు తమ తమ అనుభవాలను వివరిస్తారు.

ఈ సంచికలో ప్రచురించిన ఆర్టికల్స్ అన్నీ శ్రీ రఘునాథ్ గారు, తమ చివరి స్వదేశ ప్రయాణంలో టైప్ చేయించినవే. అంతా సవ్యంగా జరిగితే ఈ సంచికను శ్రీ రఘునాథ్ గారు తమ స్వహస్తాలతో సంకలనం చేసి, తన అభిప్రాయాలను, తమ ప్రయాణ విశేషాలను సంపాదకీయం రూపంలో మీ ముందుంచే వారే. కాని విధి వారిని మనకు దూరం చేసింది. తాము భౌతికంగా మనముందు లేనప్పటికి "తెలుగు జ్యోతి" రూపంలో మన మనస్సుల్లో ఎప్పుడూ ఉంటారు. వారి ఆత్మ శాంతికై భగవంతున్ని ప్రార్థిస్తున్నాము.

ఈ ఆకస్మిక సంఘటన వల్ల దీపావళి వేడుకలలో కొన్ని మార్పులు చేయాల్సి వచ్చింది. తరువాయి పేజీలో మన అధ్యక్షురాలు గారు ఈ విషయం గురించి వివరంగా విన్నవించారు.

## విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1 | మా మాట | 3 |
| 2 | From The President... | 5 |
| 3 | ఇదే మానవ నైజం - శ్రీకాంత్ అప్పలరాజు | 7 |
| 4 | కేరళలోని కమనీయ దృశ్యాలు-చల్లా సత్యవతి | 10 |
| 5 | సాహిత్య సమర కవితా యోద్ధా శ్రీరామ నాథా - బ్రహ్మశ్రీ కాశీనాథుని మహేశ్వర ప్రసాద్ | 11 |
| 6 | పెరుయాళ్వారు: తిరుమోళి పాశురములు - చిట్టా నాగసీత | 13 |
| 7 | కృతజ్ఞ త | 17 |
| 8 | గార్గి | 17 |
| 9 | మెఱపులు .... - వేమూరి వేంకట రామనాథం | 19 |
| 10 | జాతీయవాద మహాకవి ప్రొఫెసర్ శివప్రసాద్ - డా. ఎన్.ఆర్. వెంకటేశం | 23 |
| 11 | పర్యావరణ కాలుష్యం - ఎం. అనంత లక్ష్మి | 25 |
| 12 | పంచ కన్యలు - గురజాడ సూర్యకుమారి | 27 |
| 13 | Matrimonials | 29 |
| 14 | ఎడ్ పెళ్ళికి అడ్డేమిటి? - డా. సుదర్శన్ రాజ్ | 33 |


**ముఖ చిత్రం: ఆంధ్ర ప్రదేశ్**

**నవంబర్ 1 - ఆంధ్రప్రదేశ్ అవతరణ దినం**

జనవరి 18న "పిల్లల ప్రత్యేక కార్యక్రమం" సంక్రాంతి సంబరాలు జరుగబోతున్నాయి. మీ మీ పిల్లలను ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ప్రోత్సహించి, ఈ సంబరాలు ఘనంగా జరగడానికి తోడ్పడగలరని మా ఆకాంక్ష. - అనంత సుధాకర్


**ADVERTISEMENT DONATIONS**: Inside Full page: $300, Half page: $180 Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December

The articles published and the views expressed are those of the of the authors only and not necessarily reflect the opinions of either the editors or TFAS



We acknowledge with thanks Mr. Kanuri Jagadish Prasad, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V.Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines - TFAS & TJ Committees.

# IMMEDIATE CARE PSYCHIATRIC CENTER



## What is ICPC?

It is a psychiatric outpatient facility, which provides immediate psychiatric treatment for children, adolescents, adults and geriatrics with psychiatric disorders. ICPC services are provided by expert psychiatrists who are ready to assist you promptly. Let us help you explore what is keeping you from enjoying life.

## Feel the difference!

Crisis stabilization.
We have a 24-hour answering service in the event of an emergency, Referral Services Our competent billing department can assist you with insurance reimbursement and payment schedules.
WE CARE!

Telephone: (973) 335-9909
Fax: (973) 335-9910

www.DrToPatient.com/DrSRao

## Services

CHILD, ADOLESCENT, ADULT, GERIATRIC
PSYCHIATRIC EVALUATION
&
PHARMACOLOGICAL MANAGEMENT

TREATMENTS/THERAPY

OBSESSIVE COMPULSIVE
MANIAC DEPRESSIVE (BIPOLAR)
PHOBIAS
PANIC DISORDERS
GENERALIZED ANXIETY
POST-TRAUMATIC
POSTPARTUM DEPRESSION
AFFECTIVE DISORDERS
ALZHEIMER/DEMENTIA

Srinivasa K. Rao M.D.,
Psychiatry
Immediate Care Psychiatric Center
24R Hill Road
Parsippany, NJ 07054

## From The President....

Namaste,

Deepavali 2004 started with a very sad note. Deepavali celebrations were scheduled for the 1st of November. The sudden demise of Dr. Raghunath garu, put Telugu Fine Arts Society in a difficult situation. The question was either to cancel or postpone Deepavali function. On one hand having Deepavali function is a 20-year-old tradition, on the other hand, one of the founders of our community passed away. The board of trustees of TFAS had to make a decision. After careful thinking the trustees of TFAS decided to change Deepavali celebrations to Memorial for Dr. Raghunath garu. The entire program had to be rearranged. The much-anticipated children's drama from TLCA had to be cancelled due to lack of time. Participation of TAGDV had to be cut down to 15min. our sincere apologies to TLCA and TAGDV organizers. Instead that time was dedicated for the tribute to Dr. Raghunath garu.

Within 3 days we had to put together the tribute to the best of our ability. We made an attempt to keep the choice of entrees to his liking, a mixture of classical and semi classical songs. Even the internationally renowned Odissi performers chose items that were appropriate to the occasion.

We had positive and negative feedback. Thank you very much for the positive feedback.

Some questioned the necessity to arrange a memorial so soon. Others questioned the semi classical dance performance. To answer the first question: in my opinion there is no right time for such occasions. You do the best you can.

Second concern: Dr. Raghunath garu dedicated his life to improve, propagate Telugu culture and literature. He was interested both in classical as well as semi classical music as long as it is appropriate. The selection of semi classical dance was done with good intension to show his diversified interest.

Under these circumstances there is no right or wrong. Thanks to those who think that we did the appropriate, and apologies to those who disagree with us.

I like to thank all the volunteers for their help during and after the program. I like to thank TLCA, TAGDV, ATA and CMANA for participating and showing solidarity.

I like to hear from you.

Regards,

**Satyaveni Rao, President, TFAS**

---



**Telugu Fine Arts Society**
**Regrets to announce the sudden an untimely demise of**

## Dr. Kidambi Raghunath,
**Editor, Telugu Jyothi**
On October 25, 2003

TFAS offers heartfelt condolences to Smt. Prabha Raghunath garu and other family members. Dr. Kidambi Raghunath was a prominent community person and served as the Editor of "Telugu Jyothi" since 1982.

In his own words he says, ***"I love Prabha, but my heart is with Jyothi – Telugu Jyothi".*** His hard work and dedicated effort, made it possible to publish Telugu Jyothi uninterrupted for 20 years. He is one of the founders of TFAS and great supporter of the association.

We are publishing a special issue of Telugu Jyothi dedicated to Raghunath garu. It will contains articles from prominent authors and people who are closely associated with Dr. Raghunath, both from US and India.

# South Indian Specialties

*(Your One-Stop Specialty Store)*

*1655-260 Oak Tree Road (Shop Rite Complex), Edison, NJ 08820*

Phone: (732) 205-0261/0262, Website: www.sisshoping.com

Tue - Fri, 12 noon - 9 pm, Sat - Sun 11 am - 9 pm , Monday Closed

Snacks, Savories, Sweets, Religious Items, Gift Items, Classical Dance Jewelry, Traditional Clothing (Dhothis, Sarees & Pattu Pavadai). Speciality Cooking Aids, Madras Coffee, Festival Packages, Banana Leaves, Books & Magazines (Tamil, Telugu, Kannada, Malayalam), Spices, Condiments & Carnatic Music Accessories etc.

తెలుగువారికి అపురూపమైన, పూతరేకులు, కజ్జికాయలు, బొబ్బట్లు, అత్రిసాలు, నువ్వు, శనగ, కంది, కొబ్బరి, కరివేపాకు, నల్లకారా, పప్పుల, చట్నీ పొళ్లు, గోంగూర, మిరపపండు పచ్చళ్ళు, రుబ్బిన ఇడ్లీపిండి, జి.పుల్లారెడ్డి మిఠాయిలు ఇంకా ఎన్నెన్నో ప్రత్యేకమైన మీకు ప్రీతిపాత్రమైన, అవసరమైన వస్తువులతో అలరారు న్యూజెర్సీలో మొట్టమొదటి దక్షిణ భారత అంగడి.

*Come and experience the splendor of South India*

# GRAND OPENING

Camcorder · Watches · Toys

Cell-Phone · Perfumes · Sumeet

DVD-VCR · Microwave · Ultra

**220-VOLT APPLIANCES**

CORAL · PEARL · JADE · GARNET

**COSMETICS • ROTI-MAKER • WATCH-BATTERY • PHONE-CARDS**

## OAK TREE APPLIANCES

1655-250, Shop Rite Plaza, Oak Tree Road, Edison 08820

**Tel. : 732-767-9111/9116**

# ఇదే మానవ నైజం...

ఆఫీసులో

అల్లరి చేస్తున్నాని 'షటప్' అన్నాడో అధికారి-

"ఏమిటీ వీడి జులుం?" అనుకున్నా నానాడు -

అదే ఆఫీసులో

సవ్వడి చేస్తున్నాడని 'గెటవుట్' అన్నానోసారి -

"ఇదే మానవనైజం" అనుకుంటున్నానీనాడు!

* హే ప్రభూ!

ఆర్తుడనై అభయమిడ వేడుకొందునపుడు -

కామ్యార్థినై కడుదయామయుడనని కలవరింతు నిను మాటి మాటికీ-

ఇక,

జిజ్ఞాసినై నిను కనుగొని స్మరియించి, తరియించు పుణ్యకాలమెపుడో?

జ్ఞానినై నిరపేక్షతో నీదరి, జేరు సుముహూర్తంబెపుడో, ఇంకెపుడో?

* ఉద్యోగపు ఉరవడిలో కొరవడడం లేదు భావవీచికలు-

ఆశల, ఆశయాల అలజడిలో విధిగా అలవడుతున్నవి 'మౌనగీతికలు'!

* ఆగని కాలంతో-

సాగని కలంతో-

సుస్తీ ఎరుగక నేను-

కుస్తీ పడుతున్నాను-

ఏదో వ్రాయాలనీ..

ఏదోదో చేయాలనీ...

ఎగిరిపోయిన వత్సరం - వెక్కిరిస్తూన్న మరోప్రశ్న ।

ఎక్కడుందని దానికుత్తరం - వెలతెలవోతున్న 'కళాతృష్ణ'!

* ఉజ్వలమైన భవిష్యత్తు మనకి ఖాయం!

కానీ,

దాన్నీ వర్తమానంలోకి తీసుకురావడంకోసం

కృషి చేయక తప్పదూ అస్తమానం!

* ఆకలి గూర్చి ఆలోచించే తీరిక లేదు-

అంతంలేని మానసిక పుటాటుపోట్ల సంఘర్షణలో

అదేనాడో అంతరించిపోయింది!

నాలుక గూర్చి యోచించే ఓపిక లేదు-

నాకసలు పడని రుచుల్ని విధిగా చూడ్డంలో

ఇంగితజ్ఞానం దానిదేనాడో ఇంకిపోయింది!

ఆరోగ్యం గూర్చి ఆందోళన చెందాల్సిన అవసరం అగుపించదు -

నేనెంత సహకరించినా, అదిమాత్రం నాకు సహకరించదు!

అందం, గూర్చి అనాసక్తి నాకు-

అందరిలో అందగాణ్ణి కానందుకు కాదు-

అందమైన లోకంలో అవలక్షణాలు 'లక్షల్లో' గోచరిస్తున్నందుకు!!

* 'బహుమానాలు' -

కావేనాడూ అభిమానానికి కొలమానాలు!

* తనవ్రాత

తలరాత

బాగులేనపుడు

ఎవరినో, ఏ వారినో

అనుకోవడం, ఆడిపోసుకోవడం అవివేకం!

* 'గదిలో నిదరోవడం' కాదు-

'గడియారంలా పనిచేయడం'

మనం నేర్చుకోవలసింది!

* ఆశాశ్వతమని తెలిసినా,

అహర్నిశలూ తహతహలు-

అశాంతి కారకమని తెలిసినా,

అనివార్యమయే రుస, రుసలు-

అలరించే కిలకిలలు - అంతలోనే వలవలలు...

విధిదోబూచులాడితే,

మది ఊగిసలాడితే,

మనిషి మతి మాలితే-

మహిలో అడుగడుగునా మహిమాన్విత మయసభ

మరుజన్మకూ తప్పని మనోక్షోభ!

* నలుపుందని కోకిల నెవరు గర్హింతురు...?

నవరంగుల కలిమి లేదని మల్లియ నెవరు నిరసింతురు?

పలుకు రాదని, పలుక లేదని పసిపాప నెవ్వరు పరిహసింతురు?

సొగసుఁ గానమి సుగుణాత్ము నెవ్వరు గేలిసేతురు?

* పుట్టిందేనాడో, కానీ

కలం పట్టిందీనాడే-

వళ్ళు విరించిందేనాడో, కానీ

కళ్ళు తెరిచిందీనాడే -

'ఎటు చూసినా మానసిక రుగ్మత -

ఎదుటి వాళ్ళను దోచుకోవాలనే పరితప్తత!

ఎక్కడుందో మరీ మానవత?

ఇదేనేమో ఈ నాటి 'నవత'?

-శ్రీకాంత్ అప్పలరాజు

# GROVE DENTAL CARE

Cosmetic & Family Dentistry

**DR.SABITHA B SUNDARESH MDS, DDS**

**652 GROVE AVE**

**EDISON NJ 08820**

**(732)-549-6082**

We Speak
TELUGU

*FILLINGS
*ROOT PLANING
*CROWNS & BRIDGES
*LAMINATES

*ROOT CANAL
*WHITE FILLINGS
*DENTURES
*WHITENING

* FLOURIDE TREATMENT
*EXTRACTIONS
*PARTIALS
*BONDING

We welcome you and your family to visit the state of the art office meet the doctor and the staff who speak your language and work with you to satisfy your dental needs and bring lasting smile

* Quality care
* Friendly & Family Atmosphere
* Emergencies seen the same day
* Seniors citizen discounts
* Most Insurances accepted
* Convenient Hours
* Saturday Appointments
* Late Evening Appointments

We are continently located in the heart of Edsion, which is accessible by major parkway and near to metro park train station.




**Grove Dental Care**
**652 Grove Avenue**
**Edison NJ 08820**
**(732)-549-6082**

తెలుగు కళా సమితి

# Telugu Fine Arts Society

# సంక్రాంతి సంబరాలు

*Invites you for*

# Sankranthi Celebrations

(An exclusive Children's Program)

**On Sunday January 18th 2004, 3 PM to 7.30 PM**
**At Sri Venkateswara Temple auditorium,**
**780, Old Farm Road, Bridgewater, NJ 08807**

Entry Donation: $10 (*Participants and Children under 12 Yrs Free*)

**Program**

3.00 PM - 3.30 PM : Registration
3.30 PM - 4.00 PM : Rangoli Competition
4.00 PM - 7.30 PM : Performances by Children

**Special Attraction**

Bhaktha Prahlada Drama by NY Children

- Vocal (classical, folk and light music)
- Dances (traditional, folk and movie)
- Mono-action Competition
- Fancy dress Competition
- Instrumental Music
- Rangoli Competition (for children and adults)

## For further information please contact

| | | | |
|---|---|---|---|
| Dr. Satyaveni Rao | (973) 887-6152 | Mr. Anantha Sudhaker Uppala | (732) 906-9460 |
| Mr. Bhanu Chivakula | (732) 767-1955 | Mrs.Radha Kasinadhuni | (973) 366-2177 |
| Mr. Subba Rao Pingali | (973) 635-2467 | Dr. Srinivasa Rao Kalasapudi | (718) 347-9070 |
| Mr. Srikant Lanka | (908) 730-7127 | | |

*Light snacks will be provided during the function.*

**For participation enrollment, contact any of the above trustees or send an email to vicepresident@tfas.net or info@tfas.net**

**Visit TFAS Home Page@ http://www.tfas.net**

**PLEASE MARK YOUR CALENDER FOR TRIMURTHY DAY ON MARCH 13th 2004AND UGADI CELEBRATIONS ON APRIL 4, 2004**

# కేరళలోని కమనీయ దృశ్యాలు

-చల్లా సత్యవతి

ఈ మధ్య ఇండియా వెళ్ళినపుడు కేరళ రాష్ట్రంలోని కొన్ని ప్రదేశాలను పర్యటించి అక్కడి ఆధ్యాత్మిక ఔన్నత్యాన్నీ, ప్రకృతి సౌందర్యాన్నీ కనులారా చూసి ఆనందించే అవకాశం లభించింది.

దగ్గరలో వున్న మోర్గన్ విల్లిలోని "గురువాయూరప్పన్" దేవాలయానికి మేము తరచుగా వెళ్తూంటాము. తద్వారా కేరళీయులకు అతి ముఖ్యమైన పుణ్యక్షేత్రం 'గురువాయూరు ప్రశస్తిని విని ఆ దివ్యక్షేత్రాన్ని దర్శించాలనే అభిలాష కలిగింది.

కేరళ రాష్ట్రం వైశాల్యంలో చాలా చిన్నదైనా నాగరికత ప్రజల విద్యావిషయాలలో అగ్రగామిగా పేరు పొందింది. ఈ ఒకే రాష్ట్రంలో స్త్రీలజనాభా ఎక్కువ. అంతేగాక స్త్రీపురుషుల అక్షరాస్యత, ఉన్నతవిద్య కూడా అధికమే.

అరేబియా సముద్రం, పడమటి కనుమల మధ్య చక్కగా అమరిని సుందర ప్రదేశమే మన కేరళ. అనేక చెరువులు, కాలువలు వలన నీటి సదుపాయం పుష్కలంగావున్న ప్రదేశమిది. ఎక్కడ చూసినా పచ్చని కొబ్బరి, జీడిమామిడి, రబ్బరు వృక్షాలు ఠీవిగా బారులుదీర్చి కన్పిస్తాయి. కొండవాలులలో కాఫీ, టీ పంటలు, ఏలకులు, లవంగాలు, మిరియాలు వంటి సుగంధద్రవ్యాలు పండించి, ఎగుమతి చేయడం వలన, విదేశీ మారకం బాగా లభిస్తుంది.

ముందుగా తిరువనంతపురం (త్రివేండ్రం) లోని శ్రీపద్మనాభస్వామి దేవాలయాన్ని గురించి ప్రస్తావిస్తాను. ఆదిశేషునిపై పవళించివున్న శ్రీమహావిష్ణువు ఇక్కడి దైవం. ఆ దేవతామూర్తి విగ్రహాన్ని మూడుద్వారాలగుండా దర్శించవలసిందే. అంతపెద్ద విగ్రహమూర్తి, మొదటిద్వారంనుండి స్వామిశిరోభాగం, రెండవమూడవ ద్వారాలనుండి, వక్షస్థలభాగం పాదపద్మాలను చూచి నమస్కరించాం. పాదాల వద్ద పూజారిగారు కూర్చుని, భక్తులకు తులసితీర్థం, తులసిదళాలు ప్రసాదంగా ఇస్తారు. "త్రిచూర్"లో కేరళీయులకు ప్రధానమైన పండుగ "పూరమ్" పండుగను ప్రతియేట ఏప్రిల్, మే నెలలలో నయనానందకరంగా జరుగుతుందని చెప్పారు. చక్కగా అలంకరింపబడిన భద్రగజాలు, మంగళవాద్యాలతో ఊరేగింపు రంగరంగ వైభవంగా జరుగుతుందట. దేశం నలుమూలలనుండి యాత్రికులు వచ్చి ఇందుపాల్గొని ఆనందిస్తారు.

"త్రిచూర్" కు దగ్గరలోనే వున్న "గురువాయూరు" క్షేత్రం చేరాము. శ్రీమహావిష్ణువు పూర్ణావతారమైన శ్రీకృష్ణుడు ఈ గుడిలో దర్శనమిస్తాడు. ఈ దివ్యసుందర విగ్రహాన్ని దేవగురువైన బృహస్పతి, వాయుదేవుని సహాయంతో తెచ్చి ఈ ప్రశాంత ప్రదేశంలో పద్మసరోవర తీరాన ప్రతిష్ఠించినట్లు అర్చకస్వామి స్థలపురాణాన్ని వివరించారు. ఆ విధంగా స్వామి పేరు సార్థకమైంది. శంఖ, చక్ర,గదా పద్మధారియైన కృష్ణమూర్తి చిరునవ్వుతో భక్తులకు అభయమిస్తాడు.

తూర్పున అరుణోదయానికి ముందుగానే గుడితలుపులు తెరచి, శుభ్రపరచి, శ్రవణానందకరంగా పురుషసూక్తం పఠిస్తూ, శంఖాభిషేకం, తదుపరి స్వర్ణపాత్రలతో నిర్మలజలాభిషేకం చేసి, స్వామిని అలంకరించి పాలు, వెన్న,తీయని పాయసాలు నివేదన చేస్తారు. ప్రతిదినం ఈవిధంగా త్రికాలసేవలు జరుగుతాయి. శ్రీకృష్ణ జయంతి ఏకాదశి వంటి పర్వదినాలలో ప్రత్యేక భోగములు, అర్చనలు, సంగీత సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా జరుగుతాయి. ఆలయగోపురద్వారం వద్ద విజయఘంట, దాని సమీపంలోనే "నారాయణ భట్టాద్రి" పవిత్రపీఠం ఉంటుంది. మన పోతనామాత్యులు మహాభాగవతాన్ని తీయని తెలుగులో రచించినట్లుగానే "శ్రీనారాయణభట్టు" మహావిష్ణు లీలలను స్వామి ఎదుటనే "నారాయణీయం" రచించి, వారికే అంకితమిచ్చారు. ఇది సంస్కృతంలో వెయ్యిశ్లోకాల పవిత్రగ్రంథం. తెలుగులో చదవాలనే అభిలాషతో అనువాదముల కోసం ప్రయత్నించాము. గాని మాకు లభించలేదు. దేవాలయానికి 3,4 మైళ్ళదూరంలో ఉన్న గజశాల చూడతగినది. నలభై, యాభై ఆరోగ్యవంతమైన ఏనుగులు సహజవాతావరణంలో స్వేచ్ఛగా విహరిస్తూ చెట్లకు చెట్లనే అవలీలగా ఆరగిస్తున్న దృశ్యం అద్భుతం.

ఆదిశంకరుల జన్మస్థలమైన "కాలడి" గ్రామం పెరియార్ నదీతీరాన వున్నది. శంకరుల చరిత్ర మననం చేసుకున్నాను. "శివగురు ఆర్యాంబ" దంపతుల పుణ్యఫలితంగా జన్మించిన శంకరుడు బాల్యంలోనే తండ్రిని పోగొట్టుకున్నాడు. తల్లి ఆర్యాంబ ఆ బాలునికి ఉపనయనం జరిపించి గురువుల వద్దకు పంపారు. తల్లియెడల అపారభక్తిగల ఆబాలుడు ఆమె సౌకర్యార్థం దూరంగా ప్రవహిస్తున్న పూర్ణానదిని, తనభక్తి బలంతో మళ్ళించి తమ ఇంటివైపు మరలించారట. ప్రశాంతంగా ప్రవహిస్తున్న ఆ నదిని చూశాము. ఒకనాడు ఒక పేదరాలిని "భవతి భిక్షాందేహి" అనగానే, ఆమె ఇంట ఏమీలేకపోవడం వలన ఖిన్నురాలై, చివరకు ఒక ఉసిరికాయను తెచ్చిబాలుని జోలెలో వేసి దు:ఖించగా, శంకరుడు ఆశువుగా "కనకధారాస్తవాన్ని" చెప్పగా జగన్మాత లక్ష్మీదేవి ప్రసన్నురాలై బంగారు ఉసిరికాయలను వర్షించెనని చదివాము.

శ్లోకం : నమోస్తు హేమాంబుజ పీఠికాయై! నమోస్తు భూమండలనాయికాయై!
నమోస్తు దేవాది దయాపరాయై! నమోస్తు శారంగాయుధవల్లభాయై!

శంకరుని బాల్యంనుండీ వైరాగ్యం కలిగి, సన్యసించాలనే కోరిక ఉండేది. కాని ఏకైక పుత్రుని విడచుటకు ఏ తల్లి సమ్మతిస్తుంది. కాని ఒకరోజున నదిలో స్నానం చేస్తుండగా మొసలి పుట్టినపుడు కుమారుని ఆర్తనాదం విని, చివరి క్షణాలలోనైనా అతని కోర్కెతీర్చాలనే తపనతో అనుజ్ఞ ఇవ్వగా, తల్లి అనుమతితోనే శంకరుడు సన్యసించి తల్లితో ఇలా అన్నారు. "ఇకనుండి నాకు భిక్ష ఇచ్చేవారందరూ నా తల్లులే, అయినా నీవు కోరినపుడు నీ ప్రక్కనే వుంటానని" మాట ఇచ్చారు. పదహారు సంవత్సరాలలో నాలుగు వేదాలు, ఉపనిషత్తులు అధ్యయనం చేసిన మహామేధావి అతడు. గోవింద భగవత్పాదులైల శిష్యుడై, వారి ఆజ్ఞమేరకు "శ్రీవిష్ణు సహస్రనామావళికి. బ్రహ్మసూత్రాలకు భాష్యం రచించారు.

మహాపండితుడైన మండన మిశ్రునికలిసి, వారితో వాదించి విజయాన్ని పొందారు. మండనమిశ్రుని భార్య "ఉభయభారతి" మధ్యవర్తినిగా వ్యవహరించడం విశేషం. అప్పటినుండి మండవ మిశ్రుడు, శంకరుని శిష్యులై సురేశ్వరాచార్యులుగా మారి శృంగేరి మఠాధిపతి అయ్యారు.

ఈ విధంగా శంకరులు అద్వైతమత స్థాపకుడై ఆసేతు హిమాచలం పాదయాత్ర చేసి, భారతదేశం నాలుగు వైపులా శంకర మఠములు స్థాపించి సనాతన మతాన్ని పునరుద్ధరించిన మహామహులు. దక్షిణమున శృంగేరి, ఉత్తరమున బదరీ, తూర్పున పూరీ జగన్నాథము, పశ్చిమాన ద్వారకలోని ఆదిశంకర స్థాపిత మఠాలున్నాయి.

అంతటి మహనీయుని తల్లి మరణ సమయాన, దహనక్రియలు చేసే అర్హత సన్యాసికి లేదని, ఛాందస బ్రాహ్మణులు వాదించి, ఎవరూ సహకరించలేదట. అపుడు శంకరుడు తమ యింటి పెరడులోనే తల్లికి దహనం ఉత్తర క్రియలు

జరిపించారట. ఆ ప్రదేశంలో ఒక తులసికోటలో పచ్చని తులసి మొక్కను పెంచుతున్నారు.

కాలడిలో, శ్రీ శారదాంబ గుడి, శంకరుని గుడి, రామకృష్ణమఠం చూడదగినవి. అక్కడి వేదపాఠశాలలో విద్యార్థులకు ఉచిత భోజన వసతి సౌకర్యాలు కూర్చి వేదవిద్యను బోధిస్తున్నారు. ఆ రాత్రి మాకు కూడా వారి ఆతిథ్యం దొరికింది. ఈ విధంగా ఆది గురువులైన శంకరాచార్యుల జన్మస్థలం దర్శించి, మనస్సులో వారికి శ్రద్ధాంజలి అర్పించాము.

కేరళలో పెద్ద పట్టణం "కొట్టాయం" నుండి చాల పెద్ద వన్యమృగ రక్షణాలయానికే (Animal Santuary) బస్సులో వెళ్ళవచ్చును. ఇక్కడ చాలా రకముల మృగాలు అడవులలో స్వేచ్ఛగా తిరుగుతుంటాయి. ముఖ్యంగా ఏనుగులు గుంపులు గుంపులుగా విహారాలు చేస్తూంటాయి. మహాసరస్సులలో గజరాజులు, సకుటుంబ సమేతంగా జల క్రీడలాడతాయి. సృష్టిలోకెల్ల అతి స్థూలకాయ జంతువులు కొన్ని వందల సంఖ్యలో అడవులలో చూడవచ్చును అని చెప్తే ఆశ్చర్యపడ్డాము. పులులు, చిరుతలు, సాంబారు మృగాలు ఇంకా అనేక మహావృక్ష సంతతి! స్వేచ్ఛగా ఎగురుతున్న పక్షులు ప్రకృతి మాత ఒడిలో స్వేచ్ఛగా సంచరిస్తూ ఆనందంగా జీవిస్తాయి.

త్రివేంద్రంకు 100, 120 మైళ్ళ దూరంలో సిరియన్ చర్చి అందమైన కుడ్య చిత్రాలతో క్రైస్తవులనేగాక, అన్ని మతాల వారిని ఆకర్షిస్తుంది. కేరళలో క్రైస్తవ ప్రభావం ఎక్కువే. అసలు ఆ మతం మొదట కాలుమోపినది కేరళలోనే అంటారు. అందుకే చాలా చర్చిలు కనిపిస్తాయి.

కోవాలం దేశం మొత్తం మీద అందమైన బీచి తెల్లని మెత్తని ఇసుక మైదానాలు, సౌకర్యంగా వుండే విశ్రాంతి కుటీరాలు ధనవంతులను విదేశీయులను అమితంగా ఆకర్షిస్తాయి. అక్కడ నుంచి పేరున్న ప్రకృతి, ఆయుర్వేద వైద్య శాలలు యోగాభ్యాస కేంద్రం చాలా ప్రత్యేకత గలవి.

కేరళీయులు లలిత కళలలో కూడా ప్రజ్ఞానవంతులు. వీరి సంప్రదాయ నృత్యం "కథాకళి"లో మన పురాణ గాథలను ప్రత్యేక ఆహార్యంతో, హస్తముద్రలతో ప్రదర్శిస్తారు. కేరళ ప్రజలు శ్రమజీవులు, కళారాధకులు కూడ. వీరు ఎక్కువగా లభించే కొబ్బరిచెట్ల ప్రతి భాగాన్ని ఉపయోగిస్తారు. ఆకులను సన్నగా చీల్చి పందిళ్లు, బుట్టలు, సజ్జలు అల్లుతారు. కొబ్బరి చిప్పలతో తయారు చేసిన భరణులు అలంకరణ సామగ్రి ఎంతో కళాత్మకంగా ఉంటాయి.

త్రివేంద్రంలోని చిత్రాలయ ఆర్టు గాలరీ తప్పక చూడవలసినది దేశవిదేశములనుండి సేకరించిన ప్రసిద్ధ చిత్రాలను ఇక్కడ భద్రపరచారు. పూర్వం తిరువాన్కూరు రాజైన "రాజా రవివర్మ చిత్రాలు ప్రత్యేక విభాగంలో చూడవచ్చును. చిత్రకళా ప్రపంచంలో మహోన్నత ఖ్యాతిని సంపాదించిన వీరి చిత్రాలను ఎంతసేపు చూసినా తనివితీరదు.

చారిత్రక ప్రాముఖ్యత గల "క్విలాన్" పట్టణ సమీపంలో 'అలెప్పీ" అనే ప్రాంతంలో జరిగే పడవ పందాలు చాలా ఉత్కంఠభరితంగా సాగుతాయి. ప్రతి సంవత్సరం ఆగస్టు నెలలో నిర్వహింపబడే "నెహ్రూ కప్" పోటీలు చూస్తే గాని తనివి తీరదు అని చెప్పారు. పడవలను సర్వాకారంలో అలంకరించి, మృదంగ వాద్యాలు మ్రోగుతూండగా ఒక్కొక్క పడవలో నూరుమంది యువకులు తెడ్లువేస్తూ శరవేగంగా పరుగులు తీయిస్తారు. కొన్ని వేల ప్రేక్షకులు ఆ మహాసంరంభం అతి ఉత్సాహంగా తిలకిస్తారు. ఇటువంటి అద్భుతమైన క్రీడలు మరెక్కడా చూడము.

ఇతర దినాల్లో "అలెప్పీ'" నుండి సముద్ర కాలువలో "క్విలాన్" వరకూ బోటు షికారు కూడా ఆనందకరమైన అనుభవమే. కాలువ చుట్టూ కొబ్బరి అరటి చెట్ల వరుసలు, కొన్ని నీటిలోనికి సగం వరకు తలలెత్తి చూస్తుంటాయి. చిన్న చిన్న వ్యాపారస్తులు కాలువ ఒడ్డునే పిల్లాపాపలతో నివసిస్తూ యాత్రికులకు చల్లని కొబ్బరినీరు, తీయని అరటిపళ్ళు ఇచ్చి, మామూలు ధరలకు మూడు రెట్లు తీసుకుంటారు. అటువంటి ఆహ్లాదకరవాతావరణంలో కాస్సేపు ప్రకృతి ఒడిలో సేదదీర్చుకుని, పిల్లలతో సరదాగా గడిపి, ఫోటోలు తీసుకున్నాము.

ఈ విధంగా మాకున్న అవకాశం, ఓపికలమేరకు, ఎన్నాళ్ళుగానో ఎదురు చూసిన కేరళ పర్యటన పూర్తి అయింది. నా అనుభవాలు ఆనందాలు పాఠకులతో పంచుకోవాలనే అభిలాష ఈ వ్యాసం వ్రాయించింది. ❑

---

# సాహిత్య సమర కవితా యోద్ధా శ్రీరామనాథః

శ్రీమాన్ వేమూరి వేంకట రామనాథ మహోదయః మహ్యం చిరాదపి కాలాత్ సుపరిచితః । అత్రన్యూజెర్సీ మహానగరోపప్రచలిత సాహిత్య సారస్వత వేదికాయాః సమావేశేషు ఆవయోః ప్రథమః పరిచయంః సమజని । క్రమేణ సౌహార్దవశేన పరిపోషం సమలభత । ప్రవర్ధతే కిల సమాన ప్రవృత్తి శీలవ్యసనేషు సఖ్యమ్ । అస్తు ॥

శ్రీమాన్ వేంకట రామనాథః సుకవిః, రాగీ, సుజన సేవీ, నువచో విలాసీ, మధుర హృదయః, సర్వథా స్వతంత్రచ్చ ప్రకాశతే । దేశభక్త్యాగ్రేసరః । భారతదేశ స్వాతంత్ర్య సమర కవితాయోద్ధా । ఈదృశో సమర కవితా యోద్ధా వర్తమాన సమాజే అతీవ దుర్లభః । ఇతి మే తాత్పర్యమ్ । భవత ॥

సుకవేరస్య ప్రకృతా కృతిః స్వాతంత్ర్య సిద్ధి రితి । తస్మాత్తేన కారణేన అహం బహువారమేషాం పద్యరత్నాని పఠితవానస్మి । కవితయా ముఖ్యోగుణాః ప్రసాదః । స చ ఏతేషాం పద్యేషు బహుళ్యేన దరీ దృశ్యతే । పద్య పఠన మాత్రేణ పద వాక్య పదార్థ వాక్యార్థ జ్ఞానాని భాస్తన్తే-అతఏవ సర్వాన్ జనాన్ ఆకర్షతి ఏతేషాం కవితా ।

యథా సంస్కృత సాహిత్యే ఇవ, ఆంధ్ర సాహిత్యే2పి అలంకారాః అతీవ సాహిత్యస్య శోభాతిశాయినః । శ్రీ రామనాథ కవిః అస్యాంకృతౌ స్వాతంత్ర్య సిద్ధి అఖ్యాయాం సర్వాతిశాయినః అలంకారాన్ కావ్యశోభా పురస్కార పూర్వకం రచితవాన్; దృష్టాంతాది అర్థాలంకారాన్ కావ్యే2స్మిన్ గుంఫితవాన్ ।

తథా చ2యం శ్రీవేమూరి వేంకట రామనాథః సహజ కవిః ప్రజాకవిశ్చ సంపన్నః । ఆంధ్ర భాషాయాం ఇతః పూర్వమేవ బహూని ఖండ కావ్యాని విరచితాని విలసన్తి। తాని సర్వాణ్యపి సహృదయానాం సంతోష భాజనాని అభవన్ । తథా భవస్తు చ సదా । అస్యా2న్య రచనా ఇవియనుసి కవితా మహా మాలికా కవితా తత్త్వజ్ఞానాం విదుషా మామోదుమావ్నుయాత్ । కవిశ్చా2యం వర్ధిత కీర్తి భూయాదితి శ్రీ వేమూరి వేంకట రామనాథం మనసా అభినందామి।

ఏతేషాం ఏతా కవితా సిద్ధయే ఆయురారోగ్యైశ్వర్యాదికం భగవాన్ శ్రియః పతిః ప్రసాదయతు!

జీయాత్ స్థిరంచా2ర్థిక శాస్త్రవేత్తః
సదాంధ్ర సాహిత్య రసైక తృప్తః।
యో విశ్వ విఖ్యాత విశిష్ట మూర్తిః
శ్రీమాన్ వేమూరి సద్వేంకట రామనాథః॥

సిద్ధుడైతివి స్వాతంత్ర్య సిద్ధివ్రాసి
సార్థకుడవైతి సర్వార్థ శాస్త్రరీతి
సారధుడవైతి సాహిత్య సభల కెల్ల
రమ్యతరము నీ చరితము రామనాథ ॥

అరయున్ వార్ధిపరీత భూతలమునందాచంద్రతారార్కమై
తిరమై వెల్గెడి కీర్తి గాంచి సతమున్ దేదీప్యమానంబుగాన్
పరిపూర్ణాయురపార భాగ్య సుయశః ప్రాగల్భ్యమున్పొందితాన్
వరలుంగావుత రామనాథు శుభ వేమూరి సద్వంశ్యుడున్।

-బ్రహ్మశ్రీ కాశీనాథుని మహేశ్వర ప్రసాదః


A passion is forever
SONA
JEWELLERS
22 kt Gold
Diamond Center
16 Marconi Avenue, Iselin, NJ 08830
Ph: 732-283-4768
Fax: 732-283-7383
E-mail: sonj@aol.com
DIAMOND GIA GRADUATE
In dazzling diamonds and shimmering gold
Sona Jewelers creates designs that remain
With every woman as her most treasured fanta

# పెరియాళ్వారు. తిరుమోళి పాశురములు

- చిట్టా నాగసీత (ముంబాయి)

కృష్ణుని బాల్యంలోని చిలిపిచేష్టలను గురించి పెరియాళ్వారు పాడిన పాటలు, తమిళ కావ్యాలలోని మిక్కిలి శ్రేష్టమైన భాగాలలో ఒకటి. పెంచిన తల్లియైన యశోదగా తనను భావించుకుని వాని చిలిపిచేష్టలను గురించేకాక అతడి పసితనాన్ని గురించి, లాలిపాటలు, తలనిలపటం, చందమామను పిలవటం, పారాడటం, తారంగం, తప్పటడుగులు వేస్తూ వచ్చి కౌగిలించుకోవటం మొదలైనవి ఆయన పరవశించి, భావావేశంతో తన్మయులై పాడిన తిరుమోళిలోనివీ మొదటి పదిపాటలు. రెండవపదిపాటలు, మొదటి తిరుమోళి కలిపి మొత్తం 180 పాటలకు పైగా ఉన్నవి. వీటన్నిటిలోనుంచి ఒక్కొక్కపాటను రుచిచూసి ఆనందిద్దాము. కృష్ణుని పుట్టుకను గోకులంలో పండుగ చేసుకుంటున్నారు. క్రిందామీదా పడుతూ లేస్తూ పరుగులెత్తుతున్నారు, పాడుతున్నారు, ఆడుతున్నారు, నందగోపుని ఇంటిలో మనదైవమవతరించాడని గర్వం చెందుతున్నారు. ఒక మహాత్ముడుదయించిన ఆనందాన్ని ప్రజకులమంతా ఒకరితో ఒకరు చెప్పుకుని ఉత్సాహంతో గోకులాన్నంతా అలంకరించి పండుగ చేసుకుంటున్నారు.

లాలిపాట : మాణిక్యాంబ వజ్రాలు పాదిగిన మేలిమి
బంగారు ఊయల బ్రహ్మ పంపాడు
వామనుడివై లోకాన్ని కొలిచినవాడా లాలేలో (జోజో)

తమిళుల జానపదగేయాల్లో లాలిపాట ఒక ముఖ్యమైన పాత్ర వహిస్తున్నది. దీనిని పెరియాళ్వారు ఆరంభించారని చెప్పవచ్చును.

మణులు మాణిక్యాలు కంఠహారాలు
వజ్రాలు పాదిగిన పసిడి పతకమ్ము
ఎవరికిత్తునని మదిని తలపంగ
నా కివ్వమనియె నన్నలరించువాడు
నా నోము ఫలముగా అవతరించినవాడు
పాలుపితుకంగ కూర్చుంటి ముక్కలిపైన
మజ్జిగా చిలుకంగ పీట వాల్చితిని
బుజమునా వాలెనే చిన్నికన్నయ్య
అందెలు గజ్జెలు రవళిసేయంగ
ననుగన్న తండ్రి నా వరహాలమూట

ఇటువంటి లాలిపాటలు జానపద భాషలో మొదటపాడినవారు పెరియాళ్వారే అయివుండవచ్చు.

నుదుట నవరత్న పతకము ఊగులాడ
పారాడు నాసుతుని గోవిందుడంద్రు
పదముల బంగరు గొలుసులు ధ్వనియింప
మంటిగ కలచెడి వానిచిలిపి చేష్టలను
చూసిపో చంద్రుడా నీకు కన్నులెయున్న.

"ఈ బాలుగు సాధారణుడని అనుకోకు" అని ఆళ్వారు చందమామను హెచ్చరిస్తున్నారు. 'బాలుడని అవమానం చేయకు, ప్రళయకాలంలో మఱ్ఱియాకు మీద శయనించిన బాలుడు కోపంవస్తే గభాలున పైకెగిరి నిన్ను పట్టుకుంటాడు. కాబట్టి వెంటనే వచ్చేసెయ్యి" అని చంద్రుని భయపెడ్తున్నారు. పసిబిడ్డకు 5 నెలలు వచ్చిన తర్వాత తల అటుయిటూ ఆడిస్తూ పెకెత్తి నిలుపుతాడు. అప్పుడు,

నీలాంబరి పూవర్ణమైనవాడా, కారుమేఘం వంటి రూపం గలవాడా
అడవిలోని మడుగులో కాళీయుడనే పాముతలపై నటనమాడినవాడా
అందమైన చిన్నవాడా, ఏన్గుకొమ్ము విరిచినవాడా, నీతో పోరాడ

వచ్చిన మర్దించి తన్నిన పదముల వాడా, ఆడుశెంగీరై (గుమ్మడి ఆడించటం) తారంగం, బురదదుమ్ము పూసుకుని ఇంటిలో దూరి రహస్యంగా చట్టిలోని వెన్నను, బానలోని పెరుగును తింటున్న నాలేగదూడా, చేతులు తట్టి ఆటలాడు.

పట్టువస్త్రాలు, మాణిక్యాలు అలంకరించి చూసినది చాలక, వంటినిండా బురద పూసుకుని తిరిగే కొంటె కోణంగిగా కూడాచూసి ఆనందంతో పరవశం చెందుతున్నారు. కృష్ణుడు తప్పటడుగులు వేసే వయసులో పడుతూలేస్తూ నడక నేర్చుకుంటున్న అందాన్ని చూసి ఆనందిస్తూ అతడి పాదాలలోఉన్న దైవముద్రలను, మన్మథుని రూపొందించినదీ అతడేననీ చెప్పటం మరువలేదు. కృష్ణుని ఒకపాదంలో శంఖము, రెండవపాదంలో చక్రముల గుర్తులున్నవి. అడుగులు వేస్తున్నపుడు భూమిమీద ఆగుర్తులు అచ్చుగుద్దినట్లు ముద్రించి నడుస్తున్నాడు. అందరినీ ఆనంద ప్రవాహంలో మునకలలు వేయిస్తున్నాడు. నీలమేఘశ్యాముడు కాముని సృష్టించినవాడు. తప్పటడుగులు వేయడో?

'కారు చీకటిలో కొన్ని క్రమ్మివేయగా, వేదాలన్నీ మాయమైపోవగా' ఆ ప్రళయకాలంలో ఒక హంసవలెవచ్చి చీకటిని పారద్రోలి వేదాలనిచ్చిన వాడా అబ్బో అబ్బో

బిడ్డవెనుక నుంచి వచ్చి తల్లిన కౌగిలించుకున్నప్పుడు ఆ తల్లికి కలిగే ఆనందం వర్ణింపనలవికానిది. మొగ్గనుండి జాలువారు మంచు బిందువు బొట్టుబొట్టుగా ముత్యం వలె వచ్చిపడినట్లు నా బిడ్డనను కౌగిలించుకున్నాడో యమ్మా అంటూ ఆశ్చర్యపడుతున్నారు. కృష్ణునికి స్తన్యమిస్తానని త్రాగటానికి రమ్మని పిలుస్తున్నది యశోద, "నెయ్యి, పాలు, పెరుగు, వెన్న నాదగ్గర లేవు. అవన్నీ లేవని కోపగించకు. ముత్యంవలె నవ్వుతూ ముక్కు నెగబీలుస్తూ నా చనుబ్రాలు త్రాగు" అంటున్నారు. తర్వాత కణ్ణన్ అనే పసిబిడ్డకు చెవులు కుట్టాలని కుతూహల పడుతున్నారు. నొప్పిలేకుండా కూడ్తాను రమ్మని పిలుస్తున్నారు. "నడుమున పగడపు మొల నూలు, కాళ్ళగజ్జెలందులు గలగలలాడ, నిన్నునమ్మి కొలిచెడు భక్తులమదిని బాయక, వారి తలపులనిలిచిన నారాయణా, రా!" నొప్పిపెట్టకుండా చెవులు కుడ్తాను. నీకెంతో అందంగా ఉంటాయి బంగారుపోగులు. పెరియాళ్వార్ పాటల ప్రత్యేకత ఈ అంతరంగమైన వాత్సల్యంలోనే ఉన్నది. వేరు ఏ ఆళ్వారూ భగవానుని ఇంత సమీపంగా (దగ్గరగా) ముట్టుకుని చూడలేదు. ❑

*(పెరియాళ్వారు పాడిన తమిళ గీతాలు కొన్నింటికి అన్వయం, తన సొంత మాటలలో పాటల రచన చేశారు ఈ రచయిత్రి)*

**PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 15 YEARS**

# DR. VIJAYA RADHAKRISHNA MD. FAAP

**Board Certified pediatrician and Associate professor Of Pediatrics at UMDNJ, Chief of Pediatrics at MRMC**

Actively teaching medical, PA students and Pediatric residents

Children with disorders including asthma, hyperactivity and attention deficits, childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offering online telephone advice during office hours. Also provide Free Prenatal pediatric counseling for expectant parents as well as advice on location

*Dedicated & Experienced Associates*

**Dr. LOVELY MATHEW,**
**Dr. SONIA VASHI,**
**Dr. VIJAYA NIMMA,**
**Dr. SHARADA GOUDA**

*Admission Privileges as Senior Pediatrician at Five Hospitals*

| | |
|---|---|
| NEW BRUNSWICK: | RWJH AND ST PETER'S UNIVERSITY HOSPITALS |
| EDISON: | JOHN F KENNEDY MEDICAL CENTER |
| PLAINFIELD: | MUHLENBERG REGIONAL MEDICAL CENTER |
| SOMERSET: | SOMERSET MEDICAL CENTER |

*We Accept Over 20 Health Care insurance Plans*
*Two Fully Modernized offices with State Of Art Diagnostic Equipment and Computers*

155 Stelton Road
Piscataway, NJ 08854
(732) 752-8442

172 Summerhill Road, Suite #4
East Brunswick NJ 08816
(732) 390-7552

*Monday - Saturday (Day and evening Hours).*
*Sunday: 9 AM - 12 Noon (Piscataway Office Only)*
*Separate waiting Room for sick and well care*
*Best of all we communicate in Indian languages.*



''సర్వేంద్రియాణాం నయనం ప్రదానం''

# BAYSHORE OPHTHALMOLOGY

**SUREKHA COLLUR, MD, FRCS**
Board certified ophthalmologist

## Fellowship trained in Glaucoma

- **Comprehensive eye exams**
- **Cataract surgery; small incision, no stitch surgery**
- **Glaucoma surgery**
- **Laser surgery**
- **Eyelid surgery**
- **Diabetic eye exams**
- **Contact lenses and**
- **Onsite optical shop**

Most insurance plans accepted

Evening hours and Saturdays available

Appointments available at two locations:

721 North Beers Street
Holmdel, NJ 07733
**(732) 264-6464**

620 Shrewsbury Ave
Tinton Falls, NJ 07701
**(732) 842-2288**

Pediatric and Adolescent Care Associates

**Ravi S. Chennapragada, MD, FAAP**

Board Certified in Pediatrics
Experienced and individualized care

On site lactation nurse consultant services offered by

**Patricia Ellis, RN, MA, IBCLC**

Bridgewater Office Complex
676 Route 202-206 North, Building 2, Bridgewater, New Jersey
(Located 1.5 miles south of Sri Venkateswara (Balaji) Temple)

Call for daytime, evening, or weekend appointments (908) 927-1155

On call 24 hours a day, 7 days week for emergencies
Free pre-natal consultation, Most insurance plans accepted

Attending Pediatrician at:
Robert Wood Johnson University Hospital – New Brunswick, NJ
St. Peter's Medical Center – New Brunswick, NJ
JFK Medical Center – Edison, NJ
Somerset Medical Center – Somerville, NJ
Muhlenberg Regional Medical Center – Plainfield, NJ

# BRENTWOOD MORTGAGE COMPANY

ROOSEVELT PLAZA, 2 W NORTHFIELD ROAD, SUITE 204B, LIVINGSTON, NJ 07039

PHONE: (973) 597 0909  Email:brentwoodmtg@att.net  FAX (973) 597 0880

Contact: RANJIT BAROT

**TAKE ADVANTAGE OF THE LOWEST RATES IN THE LAST 25 YEARS**

NO POINTS-COMPETITIVE RATES FROM NATION'S TOP LENDERS

- PURCHASE & REFINANCE
- 1-4 FAMILY, 2ND & INVESTMENT HOMES, CO-OPS, CONDOS
- REFINANCE WITH or WITHOUT CASH OUT (extra cash in your hands)
- CONSOLIDATE DEBT AT FIXED LOW RATES
- NO INCOME / NO ASSET PLANS
- JUMBO & SUPER JUMBO LOANS
- WE HAVE LIBOR PROGRAM (LOW FLUCTUATING ADJUSTABLE RATE PROGRAM BASED ON LONDON INDEX)

NJ Dept of Banking Licensed Mortgage Broker
MEMBER OF LIVINGSTON AREA CHAMBER OF COMMERCE

# కృతజ్ఞత

కృతజ్ఞతను వెల్లడించడం ఎంత గొప్ప సంస్కారమో తెలియజెప్పే చిన్నకథ ఒకటి ఉంది మహాభారతంలో, మహాభారత పారిజాత వృక్షానికి అదొక చిన్నరెమ్మ. శతాబ్దాలుగా దాని పరిమళం మానవజాతి ఆఘ్రాణిస్తూ ఉంది.

ఒక అడవిలో ఒక పెద్ద వృక్షం ఆకులతో చిగుళ్ళతో మొగ్గలతో, పూలతో, పళ్ళతో నిండి ఉండేది. ఆ చెట్టుమీద రకరకాల పక్షులు గూళ్ళు కట్టుకుని హాయిగా జీవిస్తూ ఉండేవి. ఎందరికో ఆశ్రయం ఇచ్చిన ఆ చెట్టు కొన్నాళ్ళకు ఎండిపోయింది. ఆకులన్నీ రాలిపోయి మోడైపోయింది. పక్షి కుటుంబాలన్నీ ఆచెట్టును వదిలి వేరే వేరే చెట్లమీదికి తమ మకాములు మార్చేసుకున్నాయి. కానీ ఒక చిలుక మాత్రం ఆ చెట్టుని అంటిపెట్టుకుని జీవిస్తూ ఉంది.

ఒకనాడు ఇంద్రుడు భూలోకానికి విహారానికి వచ్చాడు. ఈ అడవిలో తిరుగుతూ ఉండగా ఈ ఎండిపోయి మోడయిపోయిన చెట్టూ, ఆచెట్టుమీద చిలుక అతని కళ్ళబడ్డాయి. ఇంద్రుడు ఆశ్చర్యంతో ఆ చిలుకను పలకరించాడు. చిలుకా! ఇలా ఎండిన చెట్టుని ఆశ్రయించుకుని ఉన్నావేమిటి. ఇంకోచెట్టు మీదకు వెళ్ళి సుఖంగా జీవించు అన్నాడు. ఆమాటకు చిలుక స్వామీ! ఈ చెట్టు పచ్చగా ఉండి ఫలపుష్పాలతో ఉన్నప్పుడు నాకు ఆశ్రయం ఇచ్చింది. ఇప్పుడు ఎండిపోయింది కదా అని వదలిపోవడం న్యాయమేనా అని ప్రశ్నించింది.

వెంటనే ఇంద్రుడు ఓ వెర్రిదానా! నీరంగు అసలే పచ్చన. చెట్టేమో ఎండిపోయింది. ఆకులు పుష్కలంగా ఉన్నప్పడయితే నువ్వు ఆకుల మధ్యన ఉంటే మంచి రక్షణ ఉండేది. ఇప్పుడు ప్రమాదం కొని తెచ్చుకుంటున్నావు. మిగతా పక్షులన్నీ వెళ్ళిపోలేదా? నువ్వూ వెళ్ళిపో. ఎండిపోయాక ఆ చెట్టుతో నీకేం లాభంలేదు. పైగా ప్రమాదాలు రావచ్చు. బోయవాడి కంట వెంటనే పడతావు ఈ ఎండుకొమ్మ మీద కూర్చుంటే. కాబట్టి నామాట విని చెట్టువదలి వెళ్లిపో అన్నాడు.

చిలుకస్వామీ! నేనా పని చేయలేను. అది పచ్చగా ఉన్నప్పుడు నాకు ఆశ్రయం ఇచ్చి నన్ను ఆదుకుంది. ఇప్పుడు ఎండిపోయింది కదా అని దాన్ని వదలిపోనా? ఒంటరిదానిగా చేసెయ్యనా? నేను చెయ్యలేను. నేను ఏమయినాసరే ఈ చెట్టును వదలి వెళ్లను. నాకు ఇల్లు కట్టుకుందుకు చోటిచ్చింది. నీడ ఇచ్చింది. పచ్చని ఆకులతో రక్షణ ఇచ్చింది. ఆహారంగా పళ్లు ఇచ్చింది. నా భార్యతో కలిసి నేను ఎంతో ఆనందంగా ఈ చెట్టుమీద సంసారం చేసి పిల్లల్ని కన్నాను. అలాంటి ఈ చెట్టుని వదలి పోలేనంది. చిలుక ఈ అతిమానుషమయిన కృతజ్ఞతాభావానికి ఇంద్రుడు ఆశ్చర్యపోయాడు. ఆనందపడ్డాడు. ముచ్చటపడ్డాడు. చిలుకా! నీ కృతజ్ఞతా భావం కొలలేనిది. నీకేదయినా వరం ఇవ్వాలని ఉంది. వరం కోరుకోమన్నాడు. వెంటనే చిలుకస్వామీ! నాకేం కావలి. నేనిప్పుడు ఒంటరిదాన్ని. పిల్లలా రెక్కలొచ్చి తలా దిక్కుకి వెళ్లిపోయారు. అయినా మీరు ఇంత అభిమానంతో ఇస్తామంటున్నారు కనుక ఒకపనిచెయ్యండి అంది. ఏమిటో చెప్పమన్నాడు ఇంద్రుడు.

ఏమీలేదు. నాకంటూ నాకేమి వద్దు - ఈ మహావృక్షాన్ని మళ్లీ పూర్వంలా ఆకులతో పూలతో పళ్లతో ఉండేలా చేయమంది. ఇంద్రుడు ఈసారి ఇంకా ఆశ్చర్యపోయాడు. చిలుక ఉదాత్తభావానికి కృతజ్ఞతాసంపదకీ జోహారులన్నాడు. వెంటనే ఆచెట్టుని పూర్వంకంటే మరింత రమణీయంగా ఉండేలా చేసాడు.

చిలుక ఆ వృక్షాన్ని చూసుకుని మురిసిపోయింది. చిలుక తన కృతజ్ఞతా భావాన్ని ఎంత గొప్పగా చాటిందో చూసారా. మానవులంతా కృతజ్ఞతాభావ వృక్షాలను తమ ఎదల్లో పెంచుకోగలిగితే ఈ మానవలోకం ఎంత పచ్చగా ఉంటుందో మరి. ❑

# గార్గి

విదేహరాజు జనక మహర్షి సభలో వేదాలగురించి బ్రహ్మవిద్య గురించి, ఆత్మతత్త్వాన్ని గురించి చర్చగోష్ఠులు జరుగుతూ ఉండేవి. ఆ సభలకు ఆనాటి మహర్షులందరూ వచ్చేవారు. తమ విద్యను ప్రదర్శించేవారు. ఆ సభల్లో పురుషవరేణ్యులతో పాటుగా వారికి దీటుగా ఒక స్త్రీమూర్తి పాల్గొంటూ ఉండేది. ఆ సభలలో వాదోపవాదాలు జరిగినపుడు తీర్పు చెప్పే అధికారం ఆ మహిళామణికి ఉండేది. పురుషులతో ప్రత్యర్థినిగా వాద ప్రతివాదాలలో పాల్గొని బ్రహ్మవాదిని అనే బిరుదాన్ని సంపాదించిన ఆ స్త్రీరత్నం పేరు గార్గి. వచకుమహాముని తనయ ఆమె. బ్రహ్మవిద్యాసంపన్న, బ్రహ్మచారిణిగా ఉంటూ ఆమె అంతులేని విజ్ఞానాన్ని ఆర్జించింది.

ఆనాటి బ్రహ్మవేత్తలలో యాజ్ఞవల్క్య మహర్షి అగ్రపూజ్యుడనే విషయాన్ని గమనించి జనకుడు తనను శిష్యుడుగా స్వీకరించి బ్రహ్మోపదేశభాగ్యాన్ని కల్గించమని ప్రాధేయపడ్డాడు. ఆ మాటకు యాజ్ఞవల్క్యుడు ఓ జనక మహర్షీ! ఒక సభ ఏర్పాటుచేయి. ఆ సభలో వేదాంత చర్చలు జరుపు. అందులో గెలిచినవాడు బ్రహ్మవేత్తలలో ప్రథముడవుతాడు. ఆ బ్రహ్మిష్ఠుని నీవు గురువుగా స్వీకరించమన్నాడు. ఆ సూచన మేరకుజనకమహారాజు' బహుదక్షిణ' అనే యజ్ఞం చేసి దేశ దేశాలలోని వేదవేత్తలను ఆహ్వానించాడు. ఎందరో వేదవేత్తలు వచ్చారు. యజ్ఞం పూర్తికాగానే జనకమహారాజు నాకు చాలాకాలంగా బ్రహ్మవిద్యను తెలుసుకోవాలనే కోరికగా ఉంది. కొమ్ములకు బంగారు తొడుగులున్న వేయి ఆవులు అక్కడ ఉన్నాయి. మీలో నేనే అందరికంటే అధికుణ్ణి అనుకునేవాడు ఆ గోవులను తోలుకుపోవచ్చు. అలా వెళ్ళేటప్పుడు ఈ సభలో ఎవరైనా అతణ్ణి పిలిచి బ్రహ్మవిద్యను గురించిన ప్రశ్నలు వేస్తే తగురీతి సమాధానం చెప్పలసి ఉంటుంది. అన్నాడు.

ఋషులెవ్వరూ కదలలేదు మెదలలేదు. అప్పుడు యాజ్ఞవల్క్యమహర్షి తన శిష్యుల్ని పిలిచి గోవుల్ని ఇంటికి తోలుకుపొమ్మన్నాడు. అందరూ ఆశ్చర్యంతో చూస్తూ ఉండిపోయారు. శాకల్యుడు, ఆర్థభాగుడు, కహోళుడు, ఉద్దాలకుడు యాజ్ఞవల్క్యునితో తలపడి ఓటమిని అంగీకరించి తలలు వంచారు.

తన సభలో మరెవరూ లేరా అని జనకుడు సభంతా కలయజూచాడు. అప్పుడు బ్రహ్మవాదిని అయిన గార్గి ముందుకు వచ్చి సభకు నమస్కరించి యాజ్ఞవల్క్యుని వైపు తిరిగి తాను అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పమని కోరింది.

భూమి, అగ్ని, జలము, వాయువు మొదలైన వాని తత్త్వాన్ని గురించి ప్రశ్నలపరంపర గుప్పించింది. ఆబాణాలు ఎదుర్కొని సమాధానం చెబుతూనే ఆమె తార్కిక శక్తికి, విజ్ఞానానికి యాజ్ఞవల్క్యుడు ఆశ్చర్యపడ్డాడు. సభాసదులు వాదతీవ్రతను చూచి ఆశ్చర్యాన్వితచిత్తులై గార్గి పాండిత్యానికి జయజయ ధ్వానాలు చేసారు. వారి సంవాదాన్ని వింటున్న జనకుడు గార్గి ప్రతిభకు ఆనందించి - గార్గీ! నీవు అత్యంత సూక్ష్మగ్రాహిణివి. బ్రహ్మవిద్యావేత్తలలో అగ్రగణ్యువు, పండితలోకంలో నీపేరు శాశ్వతంగా నిలిచిపోతుంది అంటూ ఆమెప్రతిభను వేనోళ్ళ చాటాడు.

యాజ్ఞవల్క్యుని సమాధానాలకు సంతృప్తి చెందిన గార్గి - సభను ఉద్దేశించి ఓ బ్రాహ్మణోత్తములారా! యాజ్ఞవల్క్యుని ప్రతిభకు మీరు తట్టుకోవడం అసంభవం. తాత్త్విక విజ్ఞానంలో మీరెవ్వరూ అతణ్ణి అధిగమించలేరు. గౌరవంగా సభనుండి నిష్క్రమించడమే మంచిది అన్నది. బ్రహ్మవిద్యావేత్తల సభలో ఉత్తముణ్ణి నిర్ణయించిన బహుముఖ ప్రజ్ఞాధురీణ గార్గి.

గార్గి యాజ్ఞవల్క్యుల సంవాదం బృహదారణ్య కోపనిషత్తులో ఒక ప్రత్యేక భాగంగా లేఖ్యా రూఢమై గార్గి ప్రతిభను చాటుతోంది.

తాను పండితురాలు కావడమే కాక తన శిక్షణలో ఎందరినో విజ్ఞానవంతులుగా చేసింది గార్గి.

ఈమె శిక్షణలో రూపుదిద్దుకున్న విదుషి మైత్రేయి.

❑

# OMEGA TRAVELS

18 E. Harrison Place, Livingston, NJ 07039

Centrally located in New Jersey

Professional Service

**Plan your next trip with us!**

Best Fares

Call

**SHYLA**

TEL: (973) 992-0138 (973)-992-0143 FAX: (973)-992-5491
Email: Omegatravels@home.com Omegatravels@hotmail.com

**Visit: www.travelomega.com**

Call for emergency travel needs/passport service

---

# Millennium Info Tech

**TEL: (609)-750 7120 FAX: (609)-750 1114 http://www.mitiweb.com**
**55 Princeton Hightstown Road, suite 201,Princeton Junction NJ-08550**
**(Easily accessible from Princeton Junction Train Station and Bus station.)**

## GET THE SKILLS NOW FOR A BETTER CAREER TOMORROW

**JOBS JOBS JOBS JOBS JOBS JOBS JOBS**

**Attend the Open house on this Saturday from 10AM to 12 PM.**

**We offer training in:**

Linux/UNIX/SOLARIS Admin.
Microsoft Technologies including .NET.
Oracle DBA.
Data Warehousing.
PeopleSoft.
Networking and other
HOT technologies.
**Classes are forming now and are closing fast. Call us immediately at (609)-750 7120.**

**We are accepting resumes for following positions:**

People Soft CRM developers.
Oracle DBAs.
Cisco Network Engineers.
SIEBEL Developers.
Data warehousing and ETL Developers.
VB/ASP/.NET Web developers with Microsoft Certification.

**Send your resumes to Jobs@mitiweb.com**

**With our excellent Fortune 500 company client resources, we provide placement assistance to qualified candidates. We pay top-notch salaries, and we also provide H1-B sponsorship & Green Card processing assistance.**

# మెఱుపులు: "మన సంస్కృతి నిలబెట్టాలి"

- వేమూరి వేంకట రామనాథం

ఈ నినాదం ఇక్కడనే (అమెరికాలో) కాదు, మన మాతృభూమిలో కూడ (ఇండియా, ఆంధ్రప్రదేశ్) తరచుగా వినబడుతున్నది. చివరకు తిరుపతిలో వేంకటేశ్వరస్వామి దర్శనానికి పరుగెత్తేవారికి కూడ ఒక దుస్తుల విధానం (డ్రెస్సు కోడ్) నిర్ణయిస్తే బాగుంటుందని ఆ ఆలయాధికారులకు తోచింది. "అలాగే మన దేవాలయాలు కూడ ప్రవేశపెడితే, రకరకాల వాక్యాలతో నిండిన టీషర్టు, పొట్టిలాగూల భక్తులు మారవచ్చునేమో" అని "తెలుగుజ్యోతి" సంపాదకుడు శ్రీరఘునాథ్ ఊహించారు. (ఆగస్టు - సెప్టెంబరు 2002) ఆ సంచికలోనే తెలుగు కళాసమితి అధ్యక్షురాలి కలం నుండి శ్రీమతి సత్యవేణి వాక్కు ఇలా ఉంది. "పిల్లలకు మన భాషా సంస్కృతులను బోధించటానికి" మనభాష అంటే నిశ్చితమే - తెలుగు మన సంస్కృతి అంటే?

అది లేకపోలేదు. ఉన్నది కాబట్టియే మనలో చాలమంది తపన, అది జారిపోకుండా నిల్పవలెనని.

సంస్కృతిని గూర్చిన చర్చలు, పి.హెచ్.డి. స్థాయిలో రచనలు, ఎంతగానో ఎన్ని దేశాలలోనో జరుగుతూనే వచ్చాయి. ఇంగ్లీషులో ఈపదం "కల్చర్" దీనికి నిర్వచనం అసాధ్యం. చూడండి, యీ మధ్యనే న్యూయార్క్ ఎటార్నీ జెనరల్, మెరిల్ లించ్‌వారి అవినీతికర చర్యలను వివరిస్తూ - అవి పెద్ద జరిమానాకు నోచుకున్నాయి - వారి "సంస్థా పరిపాలన సంస్కృతి"ని గురించి మాట్లాడారు - మానేజ్‌మెంటు కల్చరు. ప్రస్తుతం అమెరికాలో ఎన్నో పెద్ద కంపెనీలు చేస్తూ వచ్చిన కల్మష కార్యాలను తెగడుతూ వారి "కార్పొరేటు కల్చర్" ను అందరు దూషిస్తున్నారు. ఈ దూషణ అర్థమైనదే, అనుమానం లేదు. ఇక్కడ మనకు ప్రస్తుతమైన అంశమేమంటే "కల్చర్' అన్న పదానికి అర్థం 'బబుల్‌గమ్" లాగా సాగిపోతున్నది.

మన వ్యాసప్రయోజనంగా, సంస్కృతి అన్న పదానికి గల భావం ఏమిటో సూక్ష్మంగా గ్రహించుదాము. నిఘంటువులో దీనికి అర్థం "సంస్కారం" అని ఉంది (సూర్య రాయాంధ్ర నిఘంటువు) ఇపుడు "సంస్కారము" అంటే యేమా అని ప్రశ్న వస్తుంది.

"సంస్కృతి" అన్న భావం పలువురు పలురీతులలో విశదీకరించవచ్చును. భగవంతుని లాగా ఈ శబ్దం కూడా అంతులేని వ్యాఖ్యలకు అర్హమైనదే. మన సూక్ష్మ - అవగాహన కోసం దానిని ఈ కిందివిధంగా విశ్లేషించవచ్చు.

"సంస్కృతి" అన్నది వివిధ స్థితుల మీద ఆధారపడి, వాని ప్రభావం వలన రూపొందిన మానవ ప్రవర్తన స్వరూపం. వీటిని అనేకరీతుల పరిగణించవచ్చు. నేనొక చట్టంలో ఈ క్రింది విధంగా నివేదిస్తున్నాను.

సంస్కృతి మీద ప్రభావం చూపుతూ, దాని స్వరూపం నిర్ణయించే విషయాలలో ముఖ్యమయినది, నిర్ద్వంద్వమైనది ధర్మం. "ధర్మం" ఏమా అన్న ప్రశ్న అటుంచి, ధర్మం అన్నది మానవుడు పుట్టినప్పటినుండి అందరి మనస్సులలోను చెలరేగుతున్న, లేక దాగిఉన్న, ప్రవర్తన స్వరూప పరాకాష్ఠ. ధర్మం అన్నభావన ఒకటి ఉన్నదని మనం అంగీకరిస్తే చాలు ఈ ప్రస్తుత చర్చకు. ఇది చట్టం కాదు - దానిని మించినది. ఉ॥ ఇబ్బందిలో ఉన్న ఒక వ్యక్తిని ఏ తోటలోనో చూసినప్పుడు, దూరంగా పోతున్నవారు ఇంకా దూరంగా పోకుండా, దగ్గరి సాయం చేయడం ధర్మం, ఇది చట్టం ఆదేశించే చర్యకాదు. బియ్యంలో ఏ 0.1 శాతము మించియో రాళ్ళు ఉండరాదన్న చట్టం కింద అంతవరకు రాళ్ళతో అమ్మటం న్యాయసమ్మతం, కాని ఆ మాత్రం కూడ ఉండనట్లు చూడవలెనని తపన పడడం ధర్మం. ఈ ప్రవర్తన - ఉత్సుకతను ధర్మంగానే కాక, సంస్కృతికి దోహదమిచ్చే ఒకగట్టి యూత అని పరిగణించవచ్చు.

మతం సంస్కృతికి ఒక ముఖ్య దోహదం. అన్ని మతాలు ఉద్దేశించేది పరమాత్మను గుర్తించి అందులో ఐక్యం కావడమే. మార్గాలు వేరుగా ఉండవచ్చు - ఉన్నాయి, దురదృష్టవశాత్తు కూడ మతం యొక్క కేంద్రధ్యేయానికి ఊతనిచ్చే ప్రవర్తన సంస్కృతికి ఒక ముఖ్యసాధనం. స్వరూపకల్పకం. మతం యొక్క ప్రభావం మనుజులమీద చాల ఎక్కువగా ఉజ్జ్వలించింది. ఒకవిధంగా ఇది మంచిదే - మతం యొక్కమౌలిక ధ్యేయాన్ని అనుగమించవలెనన్న పవిత్రమైన ఆశ నిశ్చయంగా మనస్సులో ఉంటే. మన సంస్కృతిక అన్న భావానికి ప్రాపుగా చాలమంది తలపులో తమ మత విషయక ప్రత్యేకతలు తల యెత్తుతాయి. వినాయక చవితినాడు పూజ చేయడం.

విజయదశమినాడు గుడికి పోవడం, వివాహం సంస్కృత మంత్రాలతో జరిపించడం, నవగ్రహాలకు ప్రదక్షిణ చేయడం, గుడికిపోయినప్పుడు "అర్చన" చేయించడం, పురాణం చదివినప్పుడు వినటం - ఇలాంటివన్నీ యీ తరగతిలో చేరుతాయి. ఈ మతకారణంగా చాలభేదాలు పొడసూపి, "సంస్కృతి" ఒక్క స్వరుపైక్యానికి అడ్డంకి కలుగచేయడం కూడ మనం గమనిస్తూనే ఉన్నాము. కాథొలిక్ ప్రొటెస్టెంటు స్పర్థలు - నార్తరన్ ఐర్లండులో పట్టం కట్టుకొన్నాయి - అలా ఉంచి, మన వైష్ణవులు శివుని లింగం దగ్గరకు వెళ్ళటంకాని, శైవులు విష్ణువు పండుగలు చేసికొనటం కానిలేదు. ఇది సమంజసమోకాదో ఇక్కడ చర్చించనవసరం లేదు. కాని ఈ విధమైన ప్రవర్తన ప్రభావం సంస్కృతి మీద పడుతుంది అని మాత్రం గుర్తించాలి.

పలుమతాలు గల వాతావరణంలో తన మత విశ్వాసాలతో, తన మతం ఆదేశించే ప్రవర్తనలతో, కనులు మూతపడి, మిగత మతాల యెడ అసహనం ప్రదర్శించకుండా ఉండే ప్రజ్ఞకూడ సంస్కృతిలో ఒక ముఖ్యభాగం. ఇండియా వంటి దేశాలలో ఈ ప్రజ్ఞకు అధికమైన ఆవశ్యకత ఉన్నది. మన రాష్ట్ర ముఖ్యపట్టణంలో కూడ.

సంస్కృతి అన్న పదంలో ఇమిడిఉన్న మూడవ అంశం సంప్రదాయం. దీని ప్రాముఖ్యం ఎక్కువ. మతవిషయకమయిన రహస్యాలు తెలియకపోయినా, సంప్రదాయం మాత్రం మనకు చిన్ననాటినుండి పరిచితమవుతుంది. కొన్ని సంప్రదాయాలు మన మత విశ్వాసాలలో వేరులు కలవేకాని, అది చాలమందికి తెలియదు. క్రమంగా ఆ అవగాహనకు అవసరము, అవకాశము తక్కువ అయిపోతున్నది. ఏదైన పూజ చేయదలచిన రోజునగాని, వినాయకచవితి, శివరాత్రి వంటి దినాన గాని, మాంసాహారం (కోడిగ్రుడ్లతో సహా) చాలమంది తీసుకోరు. ఉగాదినాడు సాధారణంగా క్రొత్తబట్టలు కట్టుకుంటారు. దీపావళి ఉదయం తలంటిపోసుకునే ముందు హారతి యీయటం, అక్కచెల్లెళ్ళకు మంగళహారతికి గాను (అన్నట్లు) బహుమానం ఈయటం ఇప్పటికీ మన మాతృదేశంలో పాటింపబడుతున్న సంప్రదాయమే. ఇంటిలో ఎక్కడ చెప్పులువేసి కొని తిరిగినా, పూజామందిరం పరిసరాలలో మాత్రం చెప్పులు లేకుండానే తిరుగుతాము. గుడిలోకిగాని, మసీదుకుగాని పోయినప్పుడు కూడ ఇలాగే చేస్తాము. క్రిస్టియన్లు మాత్రం చర్చికి వెళ్ళేప్పుడు బ్రహ్మాండమైన దుస్తులు, బూట్లు వేసుకు వెడతారు. ఇలాగేవారు అంత్యక్రియలను దర్శించపోయేప్పుడు కూడాను. మనవారో తర్పణాలు

విడిచే సమయంలో స్నానంచేసి తడిబట్టలతో మెలగుతారు. గర్భిణీస్త్రీకి సీమంతం చేస్తారు. అమెరికన్లు కూడ బేబీషవర్ చేస్తారు. ఈ సంప్రదాయంలోని అర్థం ఎందఱెరుగుదురు? కాని ఆ సరదామాత్రం అందరకు కావాలి, ఎన్నో బహుమతులు వస్తాయి కూడ. మన ఆనవాయితీ ప్రకారం మొదటి రెండుకాన్పులు పిల్ల తల్లిదండ్రుల యిళ్ళలోనో, వారి బాధ్యతలోనో జరుగుతాయి. పెద్దలంటే మన సంఘంలో ఉన్న గౌరవం ప్రత్యేకమయినది. వారి ఆశీస్సుల కోసం సాష్టాంగపడతారు. మన సంప్రదాయం ప్రకారం విద్యార్థులు ఉపాధ్యాయుల యెదురుగా ముందుబల్లమీద కాలువేసుకు కూర్చోరు. క్లాసులోకి కోకకోలా త్రాగుతూ, ఆ సీసా ముందు పెట్టుకుంటూ, మధ్య మధ్య అది ఆరగిస్తూ ఉండరు. "ఇలా చేస్తేయేమి?" అన్న ప్రశ్నకు ఇప్పటి సమాధానం. అది మన సంప్రదాయం కాదు అని ఈ "మన" యెవరో తరువాత చర్చించుదాము.

సంస్కృతి సందర్భంలో అతి ముఖ్యమయిన (నాల్గవ) విషయం భాష. (ఇది "మన" అమెరికా వాసం సందర్భంగా ఎంతో ప్రాముఖ్యం వహిస్తుంది) మన భాషలో మన పూర్వ విజ్ఞానం, మన జ్ఞానసంపద వ్రాయబడి ఉంటాయి. మన ఇతిహాసముల నుండి మనం నేర్చుకొనవలసిన ప్రవర్తన సూచనలుఎన్నో వాచ్యంగాను, వ్యంగ్యంగాను ఉంటాయి. ఉదాహరణకు మహాభారతం, భాగవతం, రామాయణం, మన మతానికి మన సంప్రదాయాలకు, అంతేకాక సర్వమానవ ధర్మాలకు అవి ఆటపట్టు. మన పూర్వీకులెలా జీవించినది, మన రాజులు ఎలా పరిపాలన సాగించింది, మన చరిత్రలో ఏయే చిరస్మరణీయమైన ఘట్టాలు కలవో- ఉ॥ కృష్ణదేవరాయలు చివరకు తన "అప్పాజీ" తిమ్మరుసుకే గ్రుడ్లు పీకించాడు- ఇలాంటి విషయాలు ఒకరు ఎదురుగా నిల్చి చెప్పకుండానే మనకు కళ్ళకు కడతాయి. చక్కని నీతిబోధ చేసే తేలిక మాటల శతకాలెన్నో ఉన్నాయి. వేమన శతకము , సుమతీ శతకము వంటివి "ఉపకారికి ఉపకారము..." "కనకపు సింహాసనమున..." మొదలయిన తేలిక పద్యాలలో ఎంతో లౌకిక విజ్ఞానమేకాక, ప్రవర్తన శీలం గూర్చి కూడ, పద్యాలున్నాయి. ఇలాంటి మన సంస్కృతికి, అంతేకాదు మానవ సంస్కృతికి, మనముందు వారు నిలబెట్టిన అద్దాలు. నిజానికి ఏ భాషలోనైనా చక్కని గ్రంథాలు సంస్కృతికి తెఱచిన తలుపులేకాని, "మనం" ప్రత్యేకంగా ఒక వర్గంగా తలపోసినంతకాలం మన భాషలోగల మహత్తర విజ్ఞానం మన సంస్కృతికి తాళముచెవి వంటిది.

సంస్కృతికి అయిదవ ఆధారం మన లలితకళలు-ముఖ్యంగా సంగీతం, నృత్యం. మానవుడు తనలోని భావతరంగాలను వెలిబుచ్చే మార్గాలలో, మాట వలెనే సంగీతం, నృత్యం వస్తాయి. ఇవి మన జీవిత పథాన్ని సరియైన మార్గంలో నిల్పటానికి గల సాధనాలలో ముఖ్యమయినవి. నిజానికి త్యాగరాజు వంటి వాగ్గేయకారకులు "భక్తి"కి సాధనంగా సంగీతం ఉపయోగించుకొన్నారు. మనమెన్నో నృత్యనాటికలు చూస్తున్నాము. ఎక్కువ శాతం మనపురాతన జీవితానికి, మన ఇతిహాసాలకు చెందినవేగదా! ఇతిహాసంలోని ప్రధానాంశం నృత్యభంగిమల సౌందర్యంలో మనకు తట్టుతుంది. మనం ప్రయత్నించకుండానే ఈ ప్రక్రియలు లోపించిన కొలది 'మన' సంస్కృతి బోధకమైన అవకాశాలు తఱిగిపోతున్నాయన్న మాట.

సంస్కృతి స్వరూపం అన్ని దేశాలలోను ఒకటిగా ఉండదు. (మనం మాట్లాడుతున్నది సర్వమానవ హితమైన ధర్మాన్ని గుఱించి మాత్రమే కాదని గుర్తుంచుకోవాలి) ప్రతి దేశంలోను దాని చరిత్రను బట్టి ప్రజా జీవన స్వరూపం కొంతగానైనా దిద్దబడుతుంది. ఎన్నో దశాబ్దాలుగా బానిసస్థితిలో ఉండి స్వాతంత్ర్యం సంపాదించిన మనదేశంలో ప్రజాదృక్పథం కొంతగానైనా వెనుకటి వాసన కలిగి ఉంటుంది. కొన్ని పరిస్థితులలో - జింబాబ్వేలో వలె వెనుకటి పరదేశ ప్రభువులపై, వారిని తలపించే వ్యక్తులపై, అసూయ, కోపం ఉండవచ్చును. ఇది మంచిదికాదు గాని, వారి సంస్కృతిలో ఇది ఒక భాగమై ఉంటుంది.

సంస్కృతిని తీర్చిదిద్దే అంశం, ఆరువదీ సహజీవనానుభవం. మనదేశంలో ఉమ్మడి కుటుంబ జీవనం ప్రసిద్ధంగా ఉండేది. ఇప్పటికీ పల్లెటూళ్ళలోను, కొంత వఱకు పట్టణాలలో కూడ, రెండు తరాలే కాక మూడు తరాలుకూడ ఒక కప్పు కింద ఉండడం చూస్తూ ఉంటాము. ముసలితల్లిని, తండ్రిని ఏ శరణాలయంలోనో పారవేయకుండా, శక్తికొలది తామే వారికి సేవచేస్తూ, భౌతికమైన వసతులు తమకాకారణంగా లోపించినా, అలవాటును బట్టికాని, వంశపారంపర్యంగా వస్తున్న పద్ధతులను బట్టికాని, చివరకు తమకు వచ్చే జన్మలో ఈ పుణ్యం ఫలిస్తుందన్న ఊహతో గాని, గృహస్థులు తమ జీఇతాలను దిద్దుకుంటున్నారు. ఇది కూడ సంస్కృతికి ఒక ఆధారం, లేదా ఒక భాగం. ముసలివారిని ఆర్థిక సమస్యగా విసుగుకొనక, ప్రకృతి ప్రసాదించిన చిరసత్యంగా గ్రహించి సర్దుకుపోగల్గటం సంస్కృతి చిహ్నం. ఇది నూటికి నూరు వంతులుగా నని తలచనక్కరలేదు. దేనికైనా కొన్ని అపవాదాలు ఉంటూనే ఉంటాయి. ఉమ్మడి కుటుంబ జీవనంలో ఒకరికొకరు సాయం చేసికొనటం, ఒకరితోనొకరు మాట్లాడటం, పద్ధతిలో సౌమ్యం కూర్చుకొనటం, ఒకరి వస్తువులు మరొకరు దొంగిలించకుండా ఉండవలెనన్న నీతి నేర్చుకొనడం, అవసరం వచ్చినప్పుడు ఒకరికోసం మరొకరు తమ వసతులను త్యాగం చేయడం, సంఘానికి బలం కలిసిమెలసి యుండటంతలో నని నేర్చుకొనటం-

ఇవన్నీ సాధ్యమవుతాయి. ఈ సహజీవన విధానం దాదాపు పూర్తిగా నశించి, అమెరికాలో, ఈ ధ్యేయాలను డబ్బుపెట్టి 'బేబీకేర్ సెంటర్ల'లోను, "సైకలాజికల్ హెల్పు" ద్వారాను, సేకరించవలసి వస్తోంది-ఎంత ఫలవంతంగానో, మీరే ఊహించుకొనండి.

సంస్కృతికి ప్రత్యేకత కూర్చే మరొక (ఏడవ) అంశం "దేశం". ఒక దేశానికి మరొక దానికి దీనిలో కొంత అయినా భేదం ఉంటుంది. ఇంగ్లండు, అమెరికాలను ఉదాహరణగా తీసికొని చూడండి, ఈ మాట విశదమవుతుంది. వెనుక నొక పరిహాస వాక్యం ఉండేది. అమెరికన్లు వారంరోజుల సెలవుపై అమెరికా వెళ్ళి, మొదటి అయిదు రోజులు అన్నీ చూసి, ఆరవరోజు "కల్చర్" కొనుక్కుంటారు సువవనీరు అంగళ్ళలోనని. ఇది కొంతవరకు నవ్వు కొరకు వేసిన మాట అయినా, రెండు గొప్ప - అభివృద్ధి చెందిన - దేశాల మధ్యకూడ సంస్కృతి భేదాలు ఉంటాయి అన్న సత్యం తెలియపరుస్తుంది. మరొక ఉదాహరణ : అమెరికాలో ఉద్యోగిని క్షణంలో తీసివేయటం జరుగుతుంది కాని, జపాన్‌లో ఉద్యోగిని పై అధికారి "పితృ" బాధ్యతతో చూస్తాడు. చాల యేళ్ళక్రింద నేనొక ఆర్థిక శాస్త్రవేత్త మిత్రుని అడిగాను, "ఎందుకండీ ఇక్కడ యింత దౌర్జన్యం- షూటింగులు-ఉంటాయి, ప్రతివారు తుపాకులు కొనుక్కుంటారు?"

ఆయన జవాబు చెప్పాడు. "నీకు మాదేశ చరిత్ర తెలుసా? మేము దౌర్జన్యంగా షూట్‌చేస్తూపోయి పశ్చిమ తీరందాకా విస్తృతించాము" పదిదేశాలు తిరిగిన మిత్రులకు ఈ అంశం ఎక్కువగా చెప్పనక్కరలేదు. ఇంగ్లండులో సాధారణంగా కారు దిగి మగవాడు స్త్రీవైపు తలుపుతెరచి ఆమెను దింపుతాడు. (Keeping up Appearances అన్న B.B.C హాస్యనాటికలో ఇది ఇప్పటికీ ప్రస్ఫుటమవుతుంది). ఉదాహరణలిస్తూ పోవచ్చునుగాని, మరొక్కటి: కొన్ని (ముఖ్యంగా మధ్య ప్రాచ్యదేశాలలో) ఇద్దరు కలుసుకున్నప్పుడు బుగ్గమీద ముద్దుపెట్టుకుంటారు. జపానులో తలవంచి వంగి నమ్రత చూపుతారు. ఇండియాలో నమస్కారం పెడతారు. ఈ ఉదాహరణలలో చూడదలచుకొన్నదేమంటే దేశాల మధ్య భేదాలుంటాయన్న మామూలు విషయమేకాదు, కొన్ని జీవనరంగాలలో ప్రముఖమైన వ్యత్యాసాలు ఉంటాయి, ఎవరి సంస్కృతికి వారికవి అవయవాలుగా ఉంటాయి అని.

సంస్కృతి అంటే ఏమో కేవలం పరిశోధక వ్యాసాలకు వదలి, అది ప్రతి మానవుని మనస్సులోను ఉన్న ఒక జీవన స్వరూప చిత్రము, అని ప్రస్తుతం తృప్తిచెందుదాం.

"మన" సంస్కృతి అన్నది సాధారణంగా భారతజాతి సంస్కృతి అని అర్థం తొలుదొల్తగా చెప్పుకొన్నా, అందులో కొన్ని ఉపసంస్కృతులు (సబ్-కల్చర్సు) ఉన్నవని మనం గమనించాలి. ఇది "మనకు" అనగా తెలుగువారికి - తెలుగు కళాసమితికి- చాల ముఖ్యం. "మన సంస్కృతి నిలబెట్టాలి" అన్న తపనలో మన "భారత సంస్కృతి' 'ని అనేకాదు, మన "తెలుగు" సంస్కృతిని అని అంతరార్థం మ్రోగుతుంది. ఆ మొదటిది వద్దు, అనికాని, అది దీనికి వ్యతిరేకం అనికాని, మనం అనటం లేదు. భారత సంస్కృతిలోని మన "ఉపభాగ"మైన తెలుగు వారి సంస్కృతిని నిలబెట్టుకోవాలి అన్నది శ్లాఘమైన ధ్యేయమే. తె.క.స. వారుగాని యితర సమూహాలు గాని యీ ధ్యేయం కోసం పాటుపడటం సహేతుకమే.

మన (ఉప) సంస్కృతిలోని ముఖ్య అవయవాలు ఏమంటే : తెలుగు భాష, తెలుగువారి సంగీతము, తెలుగువారి నృత్యం, తెలుగువారి పండుగలు, తెలుగువారి దుస్తులు, తెలుగువారి పురాతన ప్రఖ్యాతుల స్మరణము (దీనిలో మన అమరావతి, మన లకుమ, మన రామదాసు, మన సీతారామరాజు, మన తిరుమల, మొదలయిన విషయాలెన్నో ఉన్నాయి) ఇవి జారిపోకుండా, మన పిల్లలు మన సంస్కృతిని నిలుపుకొనటానికి మనం ప్రయత్నాలు చేయాలి అని పెక్కురి భావం.

## (2)

ఇక రెండు ముఖ్యమయిన సమస్యలు రేకెత్తుతాయి. అందులో మొదటిది మనం మన రెండవ తరంవారిలో మన సంస్కృతి విస్మృతించబడకుండా ఉండటానికి ఏమి చేయాలి, ఆ ఉపాయాల విజయానికి ముఖ్యమైన దోహదములు, ప్రాతికూల్యములు ఏవి అని ఆలోచించాలి. "చేయాలి చేయాలి" అని ఆత్రత చూపటం మంచిదే, మన ధ్యేయం నలుగురి దృష్టిలో నిలిచి ఉంటుంది- నిజమే కాని, దాని సిద్ధికి గల అవకాశాలు, వలసిన ప్రయత్నాలు ఎలాంటివి అన్నవి ముఖ్యమైన ప్రశ్నలు. ఇవి ఆచరణాత్మకంగా లోతుగా ఆలోచించకపోతే మన ప్రయత్నాలు ఫలితం అల్పంగా ఉండటమే కాక, వాటి "ఎదురుదెబ్బ" క్రమంగా దుర్భరం అవుతుంది.

1. "మనం" అనుకున్న పదం మూడు భాగాలుగా విభజించవచ్చు. పెద్దవారు చాలమంది ఇండియానుంచి ప్రాయంలోగాని పిమ్మట గాని యిక్కడకు వచ్చినవారు)

2. మధ్య వయస్కులు : ఎక్కువమంది ఇక్కడ పుట్టినవారో, లేక బాల్యంలోనే ఇక్కడకు వచ్చినవారో.

3. ఇక్కడనే పుట్టి పెరిగిన పిన్నవారు.

మొదటి వర్గం గూర్చి ప్రత్యేక శ్రద్ధ చూపవలసిన అవసరం లేదనిపిస్తుంది. మన సంస్కృతిని నిలిపే కార్యక్రమాలలో ఇది కొంత వరకే సమంజసం. వారికి మన సంస్కృతి మీద గల అభినివేశం వారు ప్రకటించేస్తూ ఉంటే, సాంఘిక ప్రయత్నానికి బలం చేకూరుతుంది; మిగతా (2), (3) వర్గాల విషయంలో కొంచెం దోహదం చేసినవారవుతారు.

రెండవ వర్గం వారు ఇప్పటికే అమెరికన్లతో కలిసినట్లు వ్యవహరిస్తారు. ఇందులో తప్పులేదు. అమెరికాలోనే నివసిస్తూ, వారి చదువుకూడ యిక్కడే గడించిన యీ వర్గానికి "మన" సంస్కృతి కొంత క్రొత్తగా కనపడవచ్చు. (అక్కడక్కడ యిలాంటి దృక్పథం లేనివారు ఉండవచ్చునుకాని వారు అల్పసంఖ్యాకులు). వారికి మన భాష, సంప్రదాయాలు, మతవిశేషాలు, లలితకళలు కొంతగానైనా తెలియజేయవలసిన బాధ్యత మన మీద ఉన్నది. తె.క.స.వారు ఏ మూడు నెలల కొకసారియో యిలాంటి విషయాలమీద చర్చాసభలు పెడితే బాగుంటుంది. ఈ సలహా కొంతకాలంగా ఈయబడుతోంది. "అవునండీ" అన్న స్పందన వస్తుంది. కాని కార్యరూపం ఏమీ జరగటంలేదు. ఈ పథకంతో వారికి మన సంస్కృతి ఒక్కసారిగా అబ్బుతుంది, అని నేననను. కాని అది ఒక ఉత్సాహప్రేరకమైన సాధనము. (ఆపిటైజర్ లాంటిది) ఇలాంటి కార్యక్రమం జరుపవచ్చునుగాని, చాలమంది రారు అన్న పెదవి విరుపులోనే ఉంది రహస్యం. దానిమీద చాల కొద్దిమందికి తప్ప అభినివేశం లేదు, అని. మన సారస్వత సమూహానికి ఎందఱు వస్తున్నారు? ఆనాటినుండి ఏమీ పనిలేనివారు మాత్రం ఉత్సాహపడుతున్నట్లు తోస్తుంది. మొన్నమొన్న జరిగిన హరికథా కాలక్షేపానికి ఎందరు వచ్చారు? ఈ ప్రక్రియ తెలుగువారికి గల ప్రత్యేకతలలో ఒకటి. మన సంస్కృతిలో యిది ఒక భాగంగా పరిగణించవచ్చును. కాని వివిధ దైనందిన కారణాలవలన వాటికి తగినంతగా మనవారు రావటం జరగటం లేదు.

ఈ తరగతి తెలుగువారిని గూర్చి కొంచెం నిశితంగా ఆలోచించాలి. మన సంస్కృతి జారిపోకుండా ఉండవలెనంటే, కారణం: వారి పిల్లలు వారికన్న తక్కువ ఉత్సాహం చూపుతారు గదా మన సంస్కృతిమీద! ఈ వర్గానికి సంబంధించిన మరొక క్రొత్త సమస్య ఉంది. వీరిలో కొందరు తమ దేశానికి, తమ భాషా వర్గానికి, చెందని వారితో వివాహ సంబంధాలు ఏర్పరచుకొంటున్నారు. నాకు తెలిసిన దగ్గరి మిత్రుల కుటుంబాలలోనే యీ నూతన సంఘటన తటస్థమవుతున్నది. అది సహజం, అందులో దోసం లేదు. ఈ వ్యాసానికి ప్రస్తుతమైన విషయం ఒకటి ఉన్నది-మన (తెలుగు) పెద్దలు ఆలోచించవలసినది ఇలాంటి చిన్న పిల్లలలో మనం "మన" సంస్కృతి పేర ఏ సంస్కృతిని ప్రత్యేకంగా నిల్పప్రయత్నించాలి? ఎలా? ఇది సావధానంగా ఆలోచించవలసిన విషయం.

మూడవ వర్గంవారికి తెలుగు సంస్కృతి వాసన ఏమైనా ఉండవలెనంటే, అది పూర్తిగా తలిదండ్రుల నుంచి రావాలి. సంఘంలోని ఇతర పెద్దల వలన కూడ అది కలుగవచ్చునుగాని ప్రధానంగా ఇరువది నాలుగు గంటలు తాము కలిసి నివసించే తలిదండ్రులే వారికి ప్రధానాధారం. కొందరు చిన్న పిల్లలు మన నృత్యం నేర్చుకుని కన్నులకింపుగా ప్రదర్శిస్తున్నారు. కాని మొత్తములో వీరి నిష్పత్తి యెంత? పైగా, వీరు, చెప్పిన భంగిమ చూపుతారుగాని, కనులలా ఎందుకు కదలిస్తున్నారు. వ్రేళ్ళు, చేతులు అలా ఎందుకు త్రిప్పుతున్నారు, మధ్యమధ్య గంతు ఎందుకు వేస్తున్నారో (సరదాకు కాదు), వారిలో ఎందరకు తెలుసు? భాష, నృత్యం వెనుకనున్న పాటకు అర్థం తెలియకపోయినా చక్కగా వారు నృత్యంచేసి ప్రేక్షకులను ఆహ్లాదపరుస్తున్నారన్నది ప్రశంసనీయమైన విషయం, వారికి బోధించే ఉపాధ్యాయినులకు అభినందనలు కాని ఇది "చిలుక" పలుకు తంతుగాని, అర్థం తెలిసికొన్న రీతికాదు. అది తెలియవలెనంటే, భాష తెలియాలి, ఏ కొంతగానైనా, మన పురాతన- ఇతిహాస-ఇతివృత్తాలు కొంచెమైనా తెలియాలి. ఒక నృత్య భంగిమ-ఉపాధ్యాయిని చెప్పిన వింగా, మిగతా విద్యార్థినులతోపాటు-అనుసరించటమేకాదు, దాని అర్థం, అదియేయే సందర్భాలలో ప్రదర్శించాలో, ఇతర ఆవేశాలలో ఏ భంగిమలను చూపించాలో- ఈ విధమైన విజ్ఞానంకూడా సంపాదించాలి. అపుడే తన నృత్య సంస్కృతికి అర్థం ఉంటుంది. ప్రస్తుత పరిస్థితులలో ఇది ఎంతవరకు సాధ్యం?

ఈ వర్గం పిల్లలు పూర్తిగా "అమెరికన్లము" అనుకొని "మన" సంస్కృతి విస్మరించేలోపుగానే వారికి మన సంస్కృతిపైన అభిరుచియేకాక, వలసిన అవకాశాలు కలిగించాలి. దీనికి ముఖ్య బాధ్యత వారి తలిదండ్రులమీద ఉంటుంది. తగిన బడి ప్రత్యేకబోధన కేంద్రాల-వలన కూడ అవి కలగవచ్చునుగాని, అక్కడి వసతులు ఉపయోగించుకొని లాభం పొందే అవకాశం వారికి కలిగించవలసిన బాధ్యత వారి తలిదండ్రులమీద ఉంటుంది. మరి, ఇక్కడి జీవన క్రమంలో ఇది ఎందరకు ఎంత తరచుగా సాధ్యం అవుతుంది అన్నది ముఖ్యమయిన ప్రశ్న. ఏ శని ఆదివారాలలోనే సాధ్యమయిన ఈ ఆవశ్యకతతో పోటీగా వారికి ఎన్ని ఇతర

కార్యక్రమాలుంటాయో! ఇంటిపనులు, గుడ్డలు ఉతకటం, ఇల్లు తుడవటం, గడ్డిచదును చేయటం, అంగళ్ళకు పరుగెత్తటం-సేల్సు తప్పిపోకుండా మిత్రుల యిళ్ళకు వెళ్ళటం, లేకవారిని తమయిళ్ళకు ఆహ్వానించటం, ఆ పిల్లలనే 'జిమ్'కు, వారి మిత్రుల పుట్టిన దినం ఉత్సవాలకు తీసుకు వెళ్ళటం, ఇండియానుండి వచ్చిన మిత్రులకు కారులో త్రిప్పటం, మెడికల్ అపాయింటుమెంట్స్-ఇలా పట్టిక తయారు చేసికొంటూ పోతే, "మన సంస్కృతి" జారిపోకుండా తమ చిన్న చిన్న పిల్లలకు దానిలో బహుముఖంగా అభినివేశం కల్గించటానికి వెచ్చించవలసిన సమయము, ఓపిక, వ్యయము తక్కువగా ఉండవచ్చు. ఇది ఇంత దీర్ఘంగా ఎందుకు వ్రాశానంటే, "మన సంస్కృతి" నిలపటానికి ఏదో ఒక అచ్చమైన మందు ఉందనుకొనటం అసమంజసం. అంతేకాదు మన చిన్నపిల్లలలో మన సంస్కృతిని నిలబెట్టవలెనంటే వాస్తవికమైన బాధ్యత మన పెద్దలమీద ఉంది. ఇది వారు యదార్థంగా గ్రహించి తగురీతినిఅది నిర్వర్తించటానికి తగిన సమయం, అభినివేశం-ధనంకాదు-చూపగలిగితేనే మన సంస్కృతి కొంతగానైనా ఈ దూరదేశంలో బ్రతికియుంటుంది.

## (3)

పై ఉపభాగంలో సూచించిన రెండవ సమస్య యిది. చాల ముఖ్యమయినదేకాక వివాదాస్పదమైనది. "మన సంస్కృతి" తెలుగునేలనుంచి సేకరించినదిగదా! అసలు అక్కడనే అది మారుతున్నదా, జారిపోతున్నదా? అన్న ప్రశ్న ఇండియాకు మధ్యమధ్య ప్రయాణం చేసివచ్చే ఇక్కడి తెలుగు వారికి తట్టుతున్నది.

ఒక పెద్ద మార్పు-మన సంస్కృతిని మౌలికంగా జార్చివేసేది - విద్యాసంస్థలలో తెలుగు భాషకు క్రమంగా కలుగుతున్న న్యూనత. కిండర్‌గార్డెన్ నుంచి ఇంగ్లీషుకు ప్రాచుర్యం పెరిగిపోయింది. మంచి స్కూళ్ళలో అధ్యయన మాధ్యమం ఇంగ్లీషు. తెలుగు తీసికొనకుండా సంస్కృతమో ఏ జర్మనో తీసికొని 95 శాతం మార్కులు తెచ్చుకొనే పరిస్థితి యేర్పడింది. కాలక్రమాన మన సంస్కృతికి ఏది మూలబంధం అనుకుంటున్నామో, దాని ప్రాముఖ్యమే చదువుకొన్నవారి వర్గాలలో సన్నగిల్లిపోతున్నది. తెలుగులో తగిన మాటలు లేనట్లు ప్రతి రెండవ క్షణంలోను ఇంగ్లీషు మాటలు వేస్తూ మాట్లాడటం చాల సాధారణమయిపోయింది. ఇది అలా ఉండగా, మనకు సంస్కృతినిచ్చి మన పూర్వస్థితికి వంతెనగా ఉండవలసిన తెలుగు కావ్యాలు చదవటం చాల అరుదయిపోయింది- పరీక్షల దృష్ట్యానే కాదు అసలే అభిలాషరీత్యా - వాటిలో ఎంతో సంస్కృతిదాయకమైన భావ సంచయం ఉన్నదని ఈ వ్యాసంలో అనుకొన్నవేల అది అక్కడనే మన తెలుగునేలనే నీరసించిపోతోంది.

మన సంస్కృతిలో ఇది అతి శోచనీయమైన జారుడు-మన మాతృభూమిలోనే. ఇక పద్యప్రక్రియమీద తగ్గిపోతున్న ప్రజాభినివేశం మాట చెప్పనక్కరలేదు.

కళల విషయంలో నృత్యం, కొంచెంగా సంగీతం చెలామణిలో ఉన్నా, వెనుకటి తోలుబొమ్మలు, హరికథలు దాదాపు అడుగంటాయి. అంతేకాదు మన చిన్నతనంలో ప్రసిద్ధిలో నున్న రెండుమూడు గంటల నాటకాలు-ఉద్యోగ విజయములు సారంగధర, పాదుకా పట్టాభిషేకము మొ॥వి అరుదయినాయి. ప్రత్యేకంగా ఏ తెలుగు యూనిర్సిటీవారో "పోషణ" ప్రాయంగా అప్పుడప్పుడు నాలుగైదు నాటకాలు వేయిస్తే తప్ప, ఇలాంటివి (మన వెనుకటి రోజులలో డి.వి. సుబ్బారావు, మాధవపెద్ది వెంకటరామయ్య, రామతిలకం, స్థానం నరసింహారావు, బళ్ళారి రాఘవ వేస్తూ వచ్చిన నాటకాలను) చూడడం సంభవించటం లేదు. పద్యాలున్నవేకాదు, రెండు గంటల వచన నాటకాలు కూడ అరుదయిపోయాయి.

దుస్తులలో ఏదైనా సంస్కృతి బీజం ఉన్నదనుకునేవారికి ఈనాటి తెలుగునాట (ముఖ్యంగా) యువతీయువకులు వేస్తున్న దుస్తులను చూస్తే, వారు అమెరికా రాకుండానే ఇక్కడి క్రొత్తదనాలను పీల్చివేసినట్లు అనిపిస్తుంది. పవిత్రమైన తిరుపతి దేవాలయంలో "దుస్తుల కోడ్" పెట్టవలసిన ఆలోచన ప్రేరేపింపబడినది అన్నదే చాలు, అక్కడనే వెనుకటి సంస్కృతిలో ఎంతగా తగ్గుదల కనీసం వ్యత్యాసం-ఊరేగుతున్నదో తెలిసికొనటానికి.

తెలుగు సినిమాలలోని పాటలు, ఆ మాటలకు "ప్రాస" కలిపే ఒడలి యూపిళ్లు మనం వెనుకటి రోజులలో చూశామా? ఈ మార్పులు అసహ్యములని నే నీవ్యాసంలో ఆరోపించటం లేదు. మనం సంస్కృతి అనుకున్న సౌభాగ్యంలో మన పుట్టింటిలోనే మార్పు వస్తోంది. వయసు మళ్ళినవారు అది దిగజారుడు అనుకుంటారు, పిన్న వయస్కులు అది బహుశః ప్రగతి అనుకుంటారు. ఇది యెందుకు పేర్కొన్నానంటే, "మన సంస్కృతి"ని నిలబెట్టాలన్న ప్రశంసనీయాదర్శంతో ఉవ్విళ్ళూరుతున్న యిక్కడి తెలుగువారు ఈ విషయం మనసులో పెట్టుకోవాలి. (ప్రాచ్యదేశాలలో టి.వి. మొదలయిన మాధ్యమాలలో క్రమంగా అశ్లీలత యెక్కువ అవుతున్నదని ఒక ఈసడింపు వ్యాప్తిచెందుతున్నది. ఇప్పుడే ఎన్నికలు అయిన పాకిస్తాన్‌లో గెలుపునందిన మత సంబంధిత పక్షాలవారు ఈ "పీడ"ను తొలగించవలెనని కంకణం కట్టుకున్నారని వార్తా పత్రికలలో తెలుసుకుంటున్నాము. (ది స్టార్ లెడ్జర్, అక్టోబర్ 12, 2002)

ఇలా వ్రాస్తూ పోతే ఇంకా యెన్నో విషయాలు-కొన్ని అంతగా రుచించనివి-బైట పడతాయి, ముఖ్యంగా మన రాజకీయ రంగంలోని ప్రవర్తనలను గమనిస్తే, అవన్నీ వదలివేస్తున్నారు.

## (4)

సంస్కృతి అన్నది కాలప్రవాహంలో మార్పు చెందే పరిస్థితి. కాని కొన్ని ప్రధాన బీజాలు మాత్రం మారవు-ధర్మం, ముఖ్యంగా, పరస్పర ప్రవర్తన సమంజసం, తిండికోసం మించిన మానసిక స్పందనలు. వీటిని భూమికగా తీసికొని ప్రతి వర్గం తను ప్రత్యేక సంస్కృతి శాఖలను చివురించుకుంటుంది. ఆ చివుళ్ళు కూడ యెండుతాయి, కొన్ని రాలుతాయి, తిరిగి క్రొత్తవి వస్తూ ఉంటాయి. కాని సంస్కృతి అన్నదొక సజీవమైన ఆర్ద్రతం. ఇది యెంతగా మనం నిలుపుకొంటే అంతగా మన "ఉపవర్గం" యొక్క ఆస్తికత, ప్రత్యేకత పదికాలాల పాటు నిలుస్తుంది. అలాజరగని పట్ల, మన సంస్కృతి మిగత ప్రవాహాలలో కొట్టుకుపోతుంది. మన ఆస్తికతా ప్రత్యేకత సన్నగిల్లుతుంది. "అరెరే" అనుకున్నవారు "పోనీ" అనుకొన్నవారిలో మన సంస్కృతిపై ఆసక్తి కలిగించాలి.

ఈ విషయాలన్నీ జాగ్రత్తగా పరిశీలించి యిక్కడి (అమెరికా) పెద్దలు తెలుగువారి సంస్కృతిని నిలపటానికి, అది ఎక్కువగా జారిపోకుండా ఉంచటానికి, తగు ప్రయత్నాలు చేయాలి. తె.క.స ప్రస్తుత అధ్యక్షురాలి ఆవేదన, ఆశయము, ఆలోచన ప్రశంసనీయములే. వాటికి తగిన ఆచరణాత్మకత సిద్ధించాలి.

చివరికొకమాట! ఆర్థిక శాస్త్రంలోని మూలసూత్రం ఒకటి మనవి చేస్తాను. ఏ ఉత్పాదన అయినా పదికాలాలు ఉండి అభివృద్ధినొందవలెనంటే, దానికి గల అర్థన (డిమాండు) ముఖ్యతకు కారణం, ఉత్పత్తిదారుని ఉత్సాహం కొంతవరకు మాత్రమే. అతడు ఎన్నో ఆకర్షణలు కల్పించవచ్చు, కాని మౌలికంగా కొనుగోలుదారుని అర్థన పరిమాణం వీటి అన్నిటి ముఖ్యం. మన సంస్కృతికోసం అర్థన-అపేక్ష, ఆత్రత-ఇష్టటితరాలలో కల్గితేకాని, కల్గచేయగల్గితేకాని, మన ప్రయత్నాలకు సంపూర్ణ ఫలితం దక్కదు. ❑

# జాతీయవాద మహాకవి ప్రొఫెసర్ శివప్రసాద్

-డా॥ ఎన్.ఆర్. వెంకటేశం

ఆచార్య ముదిగొండ శివప్రసాద్‌గారు రచించిన "అంచులితం" సంపుటి కథలు చదివితే వీరు ప్రధానంగా కథా రచయిత అనిపిస్తుంది. వీరి శ్రీలేఖ వంటి నవలలు చదివితే వీరు ప్రధానంగా నవలాకారుడనిపిస్తుంది. వీరి విమర్శ చదివితే ఎంతటి పరిశోధకుడో అనిపిస్తుంది. వీరి కవిత్వం చదివితే ఆ మూడు ప్రక్రియలకన్నా వీరిలో కవితాంశే ఎక్కువనిపిస్తుంది. దీనిక్కారణం శివప్రసాద్‌గారి బహుముఖీన ప్రతిభా పాటవాలే. ఆ మూడింట్లో ఆలోచనే ప్రాణంగా ఈ కవితలో ఆవేశ ప్రవాహం కూడా పొంగులు వారుతుంది. ఆయన వక్త. ప్రవక్త, తాత్వికుడు-నవలా చక్రవర్తి బిరుదాంకితుడు.

ఆయన హృదయం జాతీయభావాల హిమాలయం. అందుండి పొంగివచ్చే కవితాగంగకు పర్వత దశలోని ఉరవళ్లూ ఉన్నాయి, పరవళ్లూ ఉన్నాయి. వీరి కవిత చదివితే భారతీయ తత్త్వచింతనతో చేసే జాతీయభావ ప్రబోధానికి బసవేశ్వరుని భక్తి ధార్మిక వీరావేశం తోడయినట్లనిపిస్తుంది.

సమాజంలో ఉన్న అనైక్యతా జీవుల్ని మాతృభూమి ఔన్నత్యాన్ని అర్థంచేసుకోలేని మట్టిబుర్రల్ని విదేశీ వ్యామోహంలో కొట్టుకుపోతున్న వెర్రినాగన్నల్ని తమ కవితా ఖండంతో చీల్చిచెండాడారు. గుడ్లురుమి నిప్పులు చెరిగారు. ఆ పిదప నిదానించి నిజాలు చెప్పారు. రాష్ట్రగానం- అంటే దేశగానం చేశారు. భారతీయ సంస్కృతీ గిరి శిఖరాల మీద శిఖగీతిని ఆలపించారు. వేద సంస్కృతిని, ఉపనిషత్తుల సారాన్ని, భారతీయ కళావైదుష్యాన్ని, మేధోవిలసనాన్ని మేళవించి, గళం విప్పారు. కలం నడిపారు. దీనదయాల్‌జీ ఏకత్మతా వాదాన్ని అరవిందుని పూర్ణయోగాన్ని డాక్టర్ హేడ్‌వార్ దైవీ రాష్ట్ర సిద్ధాంతాన్ని రాష్ట్ర సిద్ధాంతాన్ని విడమరిచి చెప్పారు. వృష్టి, సమష్టి, సృష్టి, పరమేష్ఠి, భావాల్ని సంతులనంచేసి, సమన్వయం చేసి మానవతా దృష్టితో మానవ సంఘానికందించారు.

శివప్రసాద్‌గారి కవితా రచనల్లో 1964లో వచ్చిన 'మహా'సర్గ', 1989లో వచ్చిన 'అమృతవృష్టి' ముఖ్యమైనవి. రెండిట్లోనూ 36 చొప్పున కవితలున్నాయి. మహా సర్గ కవితా సంహితను శివాంకితం అంటే రాష్ట్రాంకితం అంటే దేశానికంకితం చేశారు. అమృతవృష్టి కవితా సంహితను 'డాక్టర్‌జీ'గా సుప్రసిద్ధులైన కేశవరావు హెడ్గేవార్‌గారికి అంకితమిచ్చారు.

ఈ రచనల నుంచి మచ్చుకు రెండు మూడు కవితల్లోని కొన్ని పంక్తుల్ని మీకు పరిచయం చేస్తాను.

"దేశమంటే మట్టికాదోయ్
దేశమంటే మనుషులోయ్"

అని గురజాడ ఎలుగెత్తి చాటారు. కాని, ఇటు జాతీయనాదంలో మనుషులకన్నా మట్టే ముఖ్యం. ఈ మట్టి నుండి పుట్టిన మనిషి మళ్లీ ఇదే మట్టిలో కలిసిపోతాడు. కాని మట్టి శాశ్వతంగా ఉంటుంది. కాబట్టి జాతీయకవి శివప్రసాదుగారు "దేశమంటే మట్టికాదనుకోవడం పొరపాటు' అని హెచ్చరిస్తారు. "మట్టీ, మానవులూ, ధర్మమూ, సంస్కృతీ వీటన్నింటి సమాహార స్వరూపమే 'రాష్ట్రం" అని నిర్వచిస్తారు. మట్టి మహిమ తెలియండని ధర్మమేమిటో తెలుసుకొండని దేశంలోని మనుషులకు పిలుపునిస్తారు.

"రాష్ట్రమును ప్రేమించుమన్నా
రాష్ట్ర చింతన పెంచుమన్నా
రాష్ట్ర కీర్తనతోడ దిశలను
రాగ భానుప్రభల్ వెలార్చగ
రాష్ట్రమన మానవులె కాదోయ్
రాష్ట్రమంటే ధర్మమోయ్" (రాష్ట్రభక్తి, పుట : 69, మహాసర్గ)

అని ఉద్బోధిస్తారు.

దేశమంటే భూగోళపటంలో రేఖలు చూపే వారికి దేశమంటే ఏమిటో చెబుతున్నారు శివప్రసాద్‌రు.

"దేశమంటే
జాగ్రఫీ పుస్తకంలోని గీతలు కాదు
ఇది చిరంతన నిరంతర సనాతన
పురాతన పూజామందిరం"
(ఏకతాగీతం - పుట 64, అమ్రతవృష్టి)

అంటూ దేశ గౌరవాన్ని పొగిడిస్తున్నట్లుగా లయబద్ధమైన పదాలతో వాక్యాన్ని తీర్చుతారు.

చాలామంది కవులు 'నాదేశం, నా దేశం' అంటూ గొంతు చించుకుంటారు. అలాంటి వాళ్ళకు, ఒక కొత్త విషయాన్ని సూక్తిసందరంగా చెబుతున్నారిక్కడ.

"ఈ దేశం నాదనటం ఎప్పటిదో పాతమాట
ఈదేశం నేననటం ఇది నవ కవితా సూక్తం" అంటారు.
(సువర్ణమంత్రపుష్పం పుట - 24, అమృతవృష్టి)

శివప్రసాద్‌గారు నిరంతర జాతీయవాద కవి. నిలువెల్లా జాతయవాదకవి. ఆయన చేసే ప్రకృతి దర్శనం కూడా దేశభక్తి ప్రపూరితమే. ఆరు ఋతువులు ఆరు పద్మాలై రాష్ట్ర పురుషుని ఆరాధిస్తున్నట్లు కవి దర్శిస్తారు (ఋతువు - పుట 76 - మహసర్గ) కవికి దేశం పట్ల ఉన్న అవ్యాజమైన ఆరాధనకిది ప్రతీక.

విదేశీ వాదాలు (సిద్ధాంతాలు) స్వదేశంలో భేదాలను సృష్టిస్తుంటే కవి చూస్తూ సహించలేకపోయారు. గతి తార్కిక భౌతికవాదం గతి తప్పిన సిద్ధాంతమని, దాని గుట్టురట్టు చేస్తానని పట్టుబట్టారు.

"గతితార్కిక భౌతిక వాదం
మతిహీనుల మాయాజాలం
వెతలెరుగని నరలోకంబును
చితికంపెడి సింహద్వారం"
(భౌతికవాదం - పుట 54 - మహాసర్గ)

అని ఆ సిద్ధాంతంలో తాము దర్శించిన దృశ్యాల్ని వివరిస్తారు. సిద్ధాంత పర్యవసానాన్ని దేశప్రజల ముందుచుతారు.

'నాదేశం మధుర కావ్యమని' సందేశమిస్తారొకచోట. కవికి దేశం కావ్యంగా దర్శనమివ్వడం సుందరమైన ఊహ.

"నా దేశ చరిత్ర సమస్తం
నిఖిలాదర్శోన్నత కావ్యం
ప్రతిపర్వం తేనెల వాకను
పారించిన మధువని, రసధుని "
(మహాభారతా - పుట - 70 - మహాసర్గ)

అని గానం చేస్తారు.

జాతి భవితవ్యం ఓసం, విశ్వశ్రేయస్సుకోసం యుద్ధోన్మాదిని కూడా అవుతానంటారు కవి. చూడండి-

## All Smiles

General, Cosmetic & Implant Dentistry

VISHALI NANDIWADA, D.M.D.
High Quality Personalized Care

**Hours by Appointment**
24 Plaza 9, Englishtown, NJ 07726
(732) 431-2622

Lakshmi Nandiwada M.D.,F.A.A.P
Board Certified in Pediatrics

**Pediatrics and Adolescent Medicine**

24 Plaza 9, Englishtown, NJ 07726
**(732) 431-0505**

Office hours by appointment
Most Insurances Accepted

Prem A. Nandiwada M.D.,M.S.
Board Certified in Internal Medicine
Gastroenterology

24 Plaza 9, Englishtown, NJ 07726
**(732) 625-0210**
267 Hobart Street, Perth Amboy, NJ 08861
200 Perrine Road, Suite 227, Old Bridge, NJ 08857

Participation in most local hospitals
Office hours by appointment
Most Insurances Accepted

"రంగభేదమును కోరే
రాక్షసులతో నా యుద్ధం
వర్గకలహమును కోరే
విద్రోహులతో యుద్ధం
పరమతాంతమును కోరే
పశువులతో నా యుద్ధం
మానవతా విధ్వంసక
మహిషాలతో నా యుద్ధం"

(యుద్ధోన్మాదం - పుట - 74, హాసర్గ)

అని అంటారు. ఈ యుద్ధం వర్గభేదాలు లేని సమాజం కోసమే, మానవత్వం నిలిచి మంచి కోసమే. ఆదర్శ సమాజం కోసమే.

మరోచోట -

"కత్తులు విరిచీ
మత్తును తుడిచీ
నెత్తురు అరుపుల
జిత్తుల చెరిచీ
కొత్తబలం సరి
నిప్పుల లోకం
నిండానేనస '

(వర్షం - పుట -43, అమృతవృష్టి)

అంటూ చతురశ్రగతిలో ముందుకు దూసుకువెళతారు. సమాజాన్ని సరిచేస్తాను. అంటారు.

మహోన్నతమైన మాతృభూమి, మహిమాన్వితమైన మాతృభూమి, పవిత్రమైన మాతృభూమి నిర్వీర్యం అవుతుంటే చూడలేనంటారు. చీకట్లు ముసురుతుంటే చేతులు కట్టుకుని కూర్చోలేనంటారు. చీకట్లకు చితిపేర్చటానికి పిడికిలి బిగించి, నడుం కడతానంటారు. జాతి నరనరాల్లో చైతన్యాన్ని రగిలిస్తానంటారు.

"జాతి గుండెలకు చిచ్చును బెట్టియు
భగ్గున వెల్గించెద ధర్మాగ్నిని,
ఆ జ్వాలలో, ఆ కీలలలో
అంధ తమస్సుకు స్వస్తిశ్రీయగు ॥
జీవించెద, జీవించెద నేనిక,
జీవించెద, మృత్యుంజయుండనై
సుషుప్తజాతికి, జాగృతి నొసగే,
శాశ్వత శివునిగ, సనాతనుడై "

(రుద్రగీతి - పుట : 53, మహాసర్గ) అంటారు.

ఇవి శివప్రసాదకవిగారి కొన్ని కవితల చరణాలు. మా జాతి హృదయమందిరంలో జాజ్వల్యమానంగా వెలిగే కవితా దీప కిరణాలు.

21వ శతాబ్దిలో రాబోయే మహత్తర పరివర్తనంలో భారతీయత విశ్వమానవ జీవితంలో ప్రధాన పాత్ర నిర్వహింపబోతున్నదనే అచంచల విశ్వాసం ప్రకటించిన ఆచార్య ముదిగొండ శివప్రసాద్‌గారు జాతీయవాద కవిమూర్ధన్యులు - ధన్యులు.

*(ప్రొఫెసర్ శివప్రసాద్‌గారి అ పదవీ విరమణ సందర్భంగా కోఠి కళాశాలలో జరిగిన అధ్యయన సదస్సులో చదివిన ప్రసంగ వ్యాసం)*

❑

# పర్యావరణ కాలుష్యం

ఓ మనిషీ నీ స్వార్థం కోసం
ప్రకృతిని ధ్వంసం చేయవద్దు
మరవబోకు మా నీ హద్దూ ... పల్లవి

1. పవిత్ర గంగా ప్రవాహములలో
విషపదార్థములు విడవకుమా
రసాయనములను నీటను వదిలీ
కసాయి వాడివి కావద్దు -- ఓ మనిషీ

2. పచ్చని చెట్లను నరకకుమా
ప్రాణవాయువును తగ్గించకుమా
వర్షము లేక హర్షము లేక
వగచెదరోయీ మునుముందూ...ఓ మనిషీ

3. సముద్రాలలో జీవరాసులను
సర్వనాశనము చేయవద్దు
తిండీ తిప్పలు లేక మానవులు
అలమటింతురోయి మునుముందు -- ఓ మనిషీ

4. కార్బన్ మోనాక్సైడును వదలీ
గాలిని మలినం చేయకుమా
పశువుల పక్షుల పాపల చేపల
ఉక్కిరి బిక్కిరి చేయకుమా -- ఓ మనిషీ

5. గాలీ నీరూ నేలా నింగీ
రూపు రేఖలను మార్చకుమా
ముందు తరాల ముద్దు పాపలకు
తీరని ద్రోహం చేయకుమా -- ఓ మనిషీ

6. క్లోరోఫ్లోరో కార్బన్ చేత
ఓజోన్ పొరనూ చీలకుమా
ఉపద్రవాలను తేవలదు
అల్ట్రావైలెట్ కిరణపు వేడికి
నీరై పోవును మంచుకొండలూ

7. సంద్రములన్నీ పొంగేనూ
ద్వీపములన్నీ మునిగేనూ
జనులకు వనులకు ధనధాన్యాలకు
తీరని నష్టం కలిగేనూ... ఓమనిషీ

-ఎం. అనంతలక్ష్మి



State Of The Art Technology
for
State Of The Art Dentistry

Cosmetic & General Dentistry
For The Family

- ✓ **Digital X-Rays:** Faster, Safer & 90% Less Radiation
- ✓ **Digital Intraoral Imaging:** Increased Quality And Clarity
- ✓ **Computerized ShadeScan Imaging:** Precision Color-Matching of Crowns & Veneers With More Accurate And Consistent Results
- ✓ **ZOOM In-Office Teeth Whitening:** Look Your Brightest In Just 1 Visit!
- ✓ **Rotary ProSystem Endodontics:** Root Canal Therapy More Precisely & Quickly

Specializing In The Latest Cosmetic Techniques
Also Available On Premises:
Periodontics, Periodontal Surgery, Prosthetics And Implant Dentistry

**The Advanced Technology, Along With Our Impeccable Attention To Detail And Quality Of Care, Provide More Accurate And Consistent Treatment. The Result? Less Chair Time And Greater Satisfaction For Our Patients!**

(908) 725 - 0200

Rajeev Upadya, D.M.D.
Member of the American Academy of Cosmetic Dentistry

31 North Doughty Avenue, Somerville, NJ 08876

# Srinivas S. Vasireddi, M.D, FACP

Diplomate American Board of Gastroenterology

Affiliated with Robert Wood Johnson University Hospital, JFK,
RBMC (Old Bridge) & Bayshore Hospital
Specialized in all Digestive System Disorders and offering the following
Non/minimally invasive tests on site: Capsule (Video – PIII) Endoscopy, Breath Tests for Ulcers,
Lactose Intolerance and Intestinal Bacterial Infections.

Convenient Hours Daily **M-F 1-7 PM** (Sorry No Saturdays)
**Tel: (732) 888-4800 Fax: (732) 888-4779**
**Web**: www.mydoctor.com/vasireddi

We participate in all Plans
**Serving Middlesex and Monmouth Counties:**
668 N. Beers Street, Ste 102, Holmdel, NJ, 07733 (Exit 117 of GSP)
Bridgeport Bldg, 205 Bridge Street, Metuchen, NJ 08840 (Exit 2A of 287)
**Reliable care from a name you can trust**

# పంచ కన్యలు -2

- గురజాడ సత్యకుమారి

## మండోదరి:

తెలుగువాడుక భాషలో మనం మండోదరి అంటాము. కాని సంస్కృతంలో ఆమె పేరు మందోదరి. మందోదరి అంటే కృశించిన నడుము గలది. రహస్యాలు దాచుకొనేది అని అర్థం (నిఘంటువు) రావణుడు దశకంతుడు. ఇంద్రియాలు వాటి విషయాలను (కోరికలను) అనుభవించిన కొలది అధికమవుతూ వుంటాయి. వాటిని నిగ్రహించి సన్మార్గంలో పెట్టవలసిన కర్తవ్యం మానవునిది. ఆ విధంగా చేయలేకపోతే ఆవ్యక్తి సమాజాన్ని అల్లకల్లోలం చేయడమే కాక తాను కూడా నశిస్తాడు. ఆ విధంగా అయినప్పుడు రావణుడు.

"భోజ్యేషుమాతా" ఎవరికి భోజనం పెట్టినా తల్లిలాగా ఆదరించి కొసరి కొసరి తినిపించాలని చెప్తారు పెద్దలు. అది ఆరోగ్యవంతునికి, అనారోగ్యం కలిగినపుడు పథ్యం చేయించాలి. ఆ పని కూడా తల్లే చేయాలి. అనారోగ్యంగా వున్నపుడు గారాబంగా అవుపథ్యం చేసి అన్ని తినిపిస్తే బాధ పడ్తాడు. మందోదరి చేసిన పనే అది.

భోజనం అంటే మనం తినే ఆహారం అని మామూలుగా అర్థం కాని ఇంద్రియాలు అంటే చెవి, కన్ను, ముక్కు మొదలైనవి అనుభవించే విషయాలు వాటికి ఆహారమే. అవి అనుభవించిన కొలది వాటి ఆకలి తీరదు. తృప్తి వుండదు. "అన్నము" పెట్టి "చాలు" అనిపించగలం కాని ఇంకేమిచ్చినా "చాలు" (తృప్తి) అనిపించలేము. అగ్నికి ఆజ్యలాగా అనుభవించిన కొలది కోరికలు మితిమీరి పోతాయి. పౌష్టిక ఆహారం తీసుకొంటే మంచి ఆరోగ్యం వుంటుంది. విషయాలనే ఆహారం ఎక్కువయితే ఆ వ్యక్తి అనారోగ్యం కలిగి అధోగతి పాలువుతాడు. నశించిపోతాడు. మందోదరి రావణాసురుడి ఇంద్రియ లోలత్వాన్ని అదుపులో పెట్టలేకపోయింది. తాను కృశించిపోయింది. అతని విశృంఖ లత్వాన్ని అడ్డుకోలేకపోయింది. అది ఆమె మానసిక బలహీనత. అంటుకే ఆమె మందోదరి. ఆమె పరమేశ్వరియంశ అయినా ఆశక్తి ఆమెలో నివురుగప్పిపోయింది. విజృంభించలేదు. హనుమంతుడు మందోదరిని రావణుని ప్రక్కన చూసి సీతయని భ్రమపడ్తాడు. అంతటి మహాశక్తి సంపన్నురాలు. కాని రావణుని ఉప్పెనలాంటి ఇంద్రియ శక్తికి, కీర్తి కాంక్షకు, అధికార కాంక్షకు ఆనకట్ట వేయలేకపోయింది. ఆసురీశక్తి ముందు వక్కొక్కసారి జ్ఞానం కూడా తలవంచుకోవలసి వస్తుంది. రాక్షసులందు వలననే దేవతలను అణగ ద్రొక్కుతూ వుండేవారు. మందోదరి కొడుకు మేఘనాథుడు ఇంద్రుడ్ని జయించి ఇంద్రజిత్తయినాడు. ఇంద్రియాలను జయించినవాడు, కొంత శక్తిని సంపాదించినవాడు సన్మార్గంలో వెళ్తే మహా ఋషిగా అందఱికీ ఆదర్శంగా వుండగలిగేవాడు. దుర్మార్గంలో వెళ్లాడు. దశ కంతుడి భార్యగా (వ్యక్తిలోని జ్ఞానం జీవత్వం) మందోదరి తన ఆత్మను, జ్ఞానాన్ని కృశింపజేసుకొని జీవించింది. అది ఆమె బలహీనత.

ప్రతి వ్యక్తిలో జ్ఞానం వుంటుంది. ఆ జ్ఞానాన్ని ఆత్మ పరిశోధనకై పరోపకారానికై, సన్మార్గంలో వుపయోగిస్తే మానవుడు, మహనీయుడవు తాడు. మనీషి అవుతాడు. లేదా ఇంద్రియ సుఖాలకు స్వార్థానికై వుపయోగిస్తే మహిషం అవుతాడు. మహిషాసురుడవుతాడు. మనలో వున్న ఆత్మ శక్తిని కృశింప జేయకుండా పురోగమనానికి ప్రగతికి వుపయోగించాలి. విశ్వ కళ్యాణానికి ఆత్మశ్రేయస్సుకు వుపయోగించాలి. అతి బలహీనత మన జ్ఞాన సూర్యుడ్ని కప్పివేస్తుంది.

## సీత:

సీత అంటే నాగేటిచాలు అని అర్థం. అహల్య దున్నని భూమి అయితే సీత సేరధ్వజుడు, విదేహ రాజు చేత దున్నబడిన భూమిలో దొరికిన వైదేహి, ధర్మమార్గంలో నడవడానికే అవతరించిన శ్రీరాముని అనుసరించ డానికే అవతరించిన అయోనిజ, ధరణిజ, సీత. లక్ష్మిదేవి యవతారం. సీతలో, లక్ష్మి చంచలత, ధరిత్రి యొక్క క్షమ రెండూ వున్నాయి. ఎండకన్నెరుగని సుకుమారి రాచకన్నె భర్తకు అరణ్య వాసానికి (క్రైక చెప్పకపోయినా) తానే బయలుదేరింది. అరణ్య వాసంలో అవస్థలు భర్తతో సమంగా వోర్పుతో అనుభవించింది. అది ఆమె భూమిజ లక్షణం. కాని మారీచుడు బంగారు లేడి రూపంలో కనిపిస్తే, తెచ్చిపెట్టమని భర్తను తొందరపెట్టింది. బంగారులేడి వుండదు అది రాక్షస మాయ అని శ్రీరాముడు చెప్పినా వినలేదు. చంచల లక్ష్మి బంగారం కోసం ఆశపడింది. మారీచుడు చనిపోతూ "హా! లక్ష్మణా హా సీతా" అని అరచి దూరాన వున్న సీతాలక్ష్మణులను మోసగించాడు. ఆ కేక విన్న సీత లక్ష్మణుని రామ సహాయార్థం వెళ్లమంటుంది. లక్ష్మణుడు "మిమ్మల్ని వంటరిగా వదిలి వెళ్లను" రాముని కేమి భయంలేదు అంటాడు. "సీత లక్ష్మణుని చాలా దుర్భాషలాడుతుంది. రాముడు మరణిస్తే నన్ను వశపరచుకుందామని అనుకుంటున్నావు" అని నీచంగా మాట్లాడుతుంది. లక్ష్మణుడు, సీతారాములను తన తల్లిదండ్రులుగా భావించి వారి సేవకై భార్య ఊర్మిళను కూడా వదిలివచ్చాడు. భర్తననుసరించడం భార్య ధర్మం. లక్ష్మణుడు అవసరం లేకపోయినా అన్నగారి పై ప్రేమతో వచ్చాడు. నిత్య పాదాభివందన సమయంలో ఆమె పాదాలను తప్ప సీత ముఖం కూడా చూడని సచ్ఛీలుడు. అటువంటి లక్ష్మణుడ్ని శంకించి, దూషించినది సీతలో వున్న లక్ష్మి యొక్క చంచలత అందుకే చాకలి వాని చేత అపవాదు మోపి తిరిగి అరణ్య వాసం చేసింది. అది శిక్షగా ఋష్యాశ్రమంలో ఎంతో ఓర్పుతో తపస్సులాగా గడిపింది. ప్రాయశ్చిత్తం చేసుకుంది. రావణుడు తనను తాకినందుకే అగ్ని ప్రవేశం చేసి పరిశుద్ధమయింది. బంగారం అగ్నితో కాని పరిశుద్ధం కాదు.

జీవి పరమాత్మ యంశ అయినప్పటికీ జన్మ చేత కలిగిన అజ్ఞానం చేత దేహం వున్నంత వరకు కామ క్రోధాదులు తప్పవు. అన్నిటినీ వోరిమితో అనుభవిస్తూ సాక్షిగా చిత్త చాంచల్యానికి తావీయకుండా సన్మార్గంలో ముందుకు సాగాలి.

"క్షమయాధరిత్రీ" క్షమస్త్రీకి సహజగుణం. సీత రాముడి అర్ధాంగిగా తన తప్పులేకపోయినా అరణ్యాలకు వెళ్లి రాక్షసులతో అగచాట్లు పడి అగ్ని దగ్ధమై అపవాదు మోసి మళ్లీ అడవులకు వెళ్లి చివరకు ఆక్షమామూర్తి తన తల్లి ధరిత్రిలో కలిసిపోయింది. ఆమె జీవితంలో మూడువంతులు అరణ్యంలోనే గడిపింది. అయినా ఆమె రాముడ్ని క్షమించింది.

శ్లో॥ కార్యేషుదాసీ, కరణేషుమంత్రీ, భోజ్యేషు మాతా శయనేషు రంభా।
ధర్మేషు పత్నీ క్షమయా ధరిత్రీ షట్కర్మయుక్తా కుల ధర్మపత్నీ ॥

అంటారు పెద్దలు. పైన పేర్కొన్న పంచ కన్యలు ఈ లక్షణాలు కలిగి వున్న వారు కనుక వారిని అనుసరించాలని పై శ్లోకం యొక్క భావార్థం.

స్త్రీలేనా పురుషులకు మాత్రం బాధ్యతలు లేవా? అని ప్రశ్నిస్తుంది. నేటి నాగరిక యువతి. పురుషులకు కూడా చాలా బాధ్యతలు వచ్చాయి. భరించేవాడే భర్త" యత్రనార్యస్తు పూజ్యంతే రమంతేతత్రదేవతాః" అన్నాడు మనువు. స్త్రీని దేవతలాగా పూజించు. అని అర్థం. అంటే నిజంగా పాదపూజ చేయాలా! అంటారు పురుషులు. పై శ్లోకంలోని భావార్థాన్ని పురుషులు కూడా అన్వయించుకొని సంసార రథానికి ఇద్దఱూ చక్రములలాగా పని చేయాలి. పై శ్లోకంలో స్త్రీ పాత్రలనే తీసుకున్నారు కనుక స్త్రీలకే ప్రాముఖ్యతను ఇస్తూ వ్రాయడం జరిగింది. ధర్మపత్ని అన్నట్లుగా "ధర్మేచ, అర్థేచ కామేచ నాతి చరామి" అంటాడు పురుషుడు వివాహ సమయంలో.

అంతా వేదాంత పరంగా చెప్పారంటారేమో. ఆ పురాణాలు వ్రాసిన కాలం దృష్టిలో పెట్టుకుంటే అలాగే ఆలోచించారని తోస్తుంది. ఆ సత్యాన్ని నేటి కాలానికి అన్వయిస్తే ఈనాడు కూడా సమాజంలో సీతలు, ద్రౌపదులు లేక పోలేదు. వరకట్నాల పేరుతో పుట్టింటికి తరిమివేయబడే సీతలు వున్నారు. ఆఫీసులలో వుద్యోగాలు చేస్తూ ద్రౌపదిలాగా అవమానించ బడేవారున్నారు. భర్త ప్రవర్తన ఎంత నీచంగా వున్నా భరించే మందోదరులున్నారు. నోరు మూసుకుని అన్ని కోరికలు చంపుకొని (మంచివి అయినప్పటికీ) శిక్షగా అనుభవించే అహల్యలున్నారు. ఇన్ని ఇబ్బందుల మధ్య ఇంతటి పద్మ వ్యూహంలాంటి సమాజంలో నెగ్గుకొని వచ్చి తారల లాగా మెరిసే విదుషీ మణులూ వున్నారు. వారందఱూ కూడా ఈ శ్లోకంలో చెప్పిన స్త్రీల లాగా సమయానుకూలంగా తెలివిగా ప్రవర్తిస్తూ సంసారాలు చక్కదిద్దుకోవాలి. కొందఱు పొరపాటు పడ్తున్నారు కూడాను. జీవికి ప్రాణశక్తిలాగా సంసారానికి స్త్రీ బాధ్యత ఎక్కువ. తన బాధ్యతను తెలుసుకొని ప్రవర్తించాలి స్త్రీ.

## ఉప సంహారం:

